

# ట్రంప్ దూకుడుపై తొలిదెబ్బ

## సియాటిల్ ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం

## జన్మతః పౌరసత్వం రద్దును అడ్డుకున్న కోర్టు

వాషింగ్టన్, జనవరి 24 : అమెరికా అధ్యక్షుడిగా ఇటీవలే ప్రమాణం స్వీకారం చేసిన డొనాల్డ్ ట్రంప్ నిర్ణయానికి తొలిదెబ్బ తగిలింది. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా వచ్చే పౌరసత్వ హక్కును ట్రంప్ రద్దు చేసిన విషయం తెలిసిందే. దీనిపై అమెరికాలో సియాటిల్ ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రద్దు ఆదేశాలను న్యాయమూర్తి అడ్డుకున్నారు. ఆ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయం రాజ్యంగ విరుద్ధమని పేర్కొన్నారు. జనవరి 20న యూఎస్ అధ్యక్షుడిగా ప్రమాణం స్వీకారం చేసిన వెంటనే ట్రంప్ పలు కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

2వ పేజీలో...





# ఫలించిన బండి సంజయ్ కృషి

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కృషి ఫలించింది. కరీంనగర్ ప్రజలను ఏళ్ల తరబడి వేధిస్తున్న 'డంపింగ్ యార్డ్ ' సమస్యకు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ పర్యటనతో ఎట్టకేలకు పరిష్కారం లభించేలా చేయడంలో సంజయ్ విజయవంతమయ్యారు. డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తానని, అందుకు ఎంత ఖర్చయినా కేంద్రమే భరిస్తుందని బహిరంగ సభ వేదికగా కేంద్ర మంత్రి హామీ ఇవ్వడంతో కరీంనగర్ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

2వ పేజీలో...





# ఘోర ప్రమాదం

## నలుగురు మృతి

## సీఎం యోగి సంతాపం

2వ పేజీలో...

ఉత్తరప్రదేశ్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : ఉత్తరప్రదేశ్‌లో గురువారం అర్ధరాత్రి ఘోర ప్రమాదం జరిగింది. నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. 11 మందికి తీవ్రగా యాలయ్యాయి. బాధితురాలు కిరణ్, అమె కుమారుడు కుందన్ యాదవ్, ఇతర కుటుంబ సభ్యులు బంటీ యాదద్, శోబిత్ యాదవ్‌లు అసుపత్రి నుంచి ఇంటికి వ్యాన్‌లో బయలుదేరారు. దేవా రోడ్డులో ప్రయాణిస్తున్న వ్యాన్‌ను టయోటా కారు మెరుపు వేగంతో వచ్చి ఢీకొట్టింది.



2వ పేజీలో...

# రజాకార్ మూవీని తప్పకుండా చూడాలి

## తెలంగాణ కథను వీక్షించాలన్న మంత్రి బండి

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : తెలంగాణ సాయిధ పోరాటంలో అమరులైన యోధుల కథతో తెరకెక్కిన చిత్రం రజాకార్. అప్పటి రజాకర్ల దురాగతాలను అణచివేసి హైదరాబాద్‌ను ఇండియాలో విలీనం చేసేందుకు పటేల్ చేసిన ప్రయత్నాలను ఈ మూవీలో చూపించారు. గతేడాది మార్చి 15న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా పర్వాలేదనిపించింది. అదే సమయంలో ఈ సినిమా ఎన్నో వివాదాలు ఎదుర్కొంది. కొన్ని రాజకీయ పార్టీలు రజకార్ సినిమాకు అనుకూలంగా మాట్లాడితే మరికొన్నిపొలిటికల్ పార్టీలు ఈ మూవీపై మండిపడ్డాయి. ఇలా ఎన్నో వివాదాలు ఎదుర్కొన్న రజకార్ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. థియేటర్లలో విడుదలైన సుమారు 9 నెలల తర్వాత ఈ మూవీ ఓటీటీలోకి రావడం విశేషం. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ అహా లో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది.

# అమ్మాయిలకు సాధికారత ఇవ్వండి: కేటీఆర్



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి24 : జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అమ్మాయిలకు శుభాకాంక్షలు తెలుపుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. అమ్మాయిలకు సాధికారత ఇవ్వండి. ప్రపంచాన్ని మార్చండి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# బడ్జెట్‌కు చకచకా ఏర్పాట్లు



3వ పేజీలో...

హల్వా వేడుకల్లో పాల్గొన్న నిర్మలా సీతారామన్




# తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

*తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళిక*

*మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించాం*

*మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వండి*

*కేంద్రమంత్రి ఖట్టర్‌తో సమీక్షలో సిఎం రేవంత్ విజ్ఞప్తి*

3వ పేజీలో...

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడీ

- నియంత్రణకు ముసాయిదా బిల్లు
- ప్రభుత్వానికి సమర్పించిన ఆకునూరి మురళి

3వ పేజీలో...

# బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించండి



దాతలు ముందుకు రావాలి

బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

2వ పేజీలో...

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : శ్రీ లక్ష్మీ,పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి అలయ వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు శ్రీ వెంకటేశ్వర స్వామి అలయంలో మంత్రి, కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ప్రత్యేక పూజలు చేశారు. వారికి వేద పండితులు ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం వచ్చేనెల 3 నుంచి పదో తేదీ వరకు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు, ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. గత తేడాది మాదిరి దాతలు కూడా ముందుకొచ్చి స్వామివారి సేవకు విరాళాలు అందించాలని కోరారు. గతేడాది దాతలు విరాళాలతోనే వేడుకలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా రూట్లను మళ్లించి బందోబస్తు నిర్వహించాలన్నార



2వ పేజీలో...

# మహాకుంభమేళాపై విదేశీయుల ఆసక్తి

## భారీగా తరలి రావడంతో పెరిగిన ఆదాయం

# భారత్

ప్రయాగ్‌రాజ్, యదార్థవాది ప్రతినిధి, జనవరి24 : 144 ఏళ్ల తర్వాత ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభ మేళాకు ప్రపంచ నలుమూలల నుంచి పర్యాటకులు తరలివస్తున్నారు. దీంతో విదేశీ టూరిజంలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. ముఖ్యంగా బారత్ లో జరిగే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అమెరికా, యూకే వంటి దేశాల నుంచి పర్యాటకులు పోటెత్తుతున్నారు. దీంతో భారత్ ఆధ్యాత్మిక పర్యాటకానికి కేంద్రంగా మారుతుందన్న సూచనలు కనిపిస్తున్నాయి.ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహ కుంభమేళకు దేశంలోనే కాకుండా ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దేశంలోని మతపరమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు యేటా మిలియన్ల మంది పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచ దేశాల నుంచి దేశంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాకు తరలి వస్తున్న పర్యాటకుల్లో 21.4 శాతం పెరుగుదల కనిపిస్తుంది.

# సీఎం రేవంత్ రెడ్డికి ఘనంగా స్వాగతం

## ఎయిర్‌పోర్టులో స్వాగతించిన దానం, మల్‌రెడ్డి తదితరులు



3వ

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. దుబాయ్ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు. విమానాశ్రయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికాయి.

దాదాపు 48 శాతం ఆధ్యాత్మిక ప్రయాణ వీసా అప్లికేషన్లు మహా కుంభ్ వంటి పెద్ద ఈవెంట్‌లు, తీర్థయాత్రలకు లింక్ చేసినట్లు వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న మహా కుంభమేళా.. ప్రపంచంలోని అతిపెద్ద మతపరమైన కార్యక్రమాల్లో ఒకటి. 42 మిలియన్ల మంది యాత్రికులు కుంభ్ మేళాకు వస్తారని అంచనా. 144 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ కార్యక్రమం దేశీయ, అంతర్జాతీయ సందర్శకులకు, భక్తులకు బాగా కనెక్ట్ అయ్యింది. దీంతో జా, జఐ వంటి దేశాల నుంచి కూడా ఆధ్యాత్మిక పర్యాటకుల సంఖ్య కూడా ఎన్నో రెట్లు పెరిగింది. వీరిలో మంది ప్రామాణికమైన, జీవితాన్ని మార్చే అనుభవాల కోసం అన్వేషిస్తున్నారు. సహస్రాబ్ది ఆధ్యాత్మిక యాత్రికులలో 66? మంది మహిళలు ఈ మార్పుకు నాయకత్వం వహిస్తున్నారు. సాంప్రదాయ పర్యాటక కార్యకలాపాల కంటే ఆధ్యాత్మిక, ... వారణాసి, రిషికేశ్ వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు ఈ జాబితాలో ముందున్నాయి. ఇక్కడకు ప్రతి యేట మిలియన్ల మంది విదేశీ పర్యాటకులు వస్తుంటారు. గంగానది పక్కన ధ్యానం చేయడానికి, సాయంత్రం హారతి చూడటానికి అమితాసక్తి కనబరుస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధికి అధికారులు కూడా తీర్థయాత్రల చుట్టూ ఉన్న మౌలిక సదుపాయాలు, వసతిని అప్‌గ్రేడ్ చేశారు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆధ్యాత్మిక అన్వేషకులను స్వాగతించడానికి, మరిన్ని అనుభూతులను అందించడానికి భారత ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది. మహా కుంభ్ వంటి అరుదైన కార్యక్రమాలకు రికార్డు స్థాయిలో పర్యాటకులను ఆకర్షించడం, దాని ఆధ్యాత్మిక వారసత్వంపై పెరుగుతున్న ప్రపంచ ఆసక్తి వల్ల.. భారత్ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మారనుంది.

ఎదురించడానికి ప్రజలే సాయుధులై కదన రంగం లో దిగిన యదార్థ కథ ఇది. చరిత్ర పుటల్లో దాగిన ఈ నెత్తురు జీవితాలను కళ్ళకు కట్టినట్లు చూపిన సినిమా రజాకార్. నిజాం హయాంలో జరిగిన మారణ హోమాన్ని, హిందువులపై జరిగిన దౌర్జన్యాలను, బలవంతపు మత మార్పిడులను అడ్డుకునేందుకు ప్రజలే సాయుధులై ఎలా పోరాటం చేశారో ఈ రజాకార్ సినిమాలో చూపించారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరానికి అందించాలనే ఉద్దేశంతో అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి, ఆర్థిక నష్టాలు ఎదురైనా భయపడకుండా గూడూరు నారాయణ రెడ్డి గారు నిర్మించిన గొప్ప సినిమా రజాకార్ సినిమా శుక్రవారం ఆహా లో ప్రసారమవుతోంది. ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూడాలని కోరుతున్నా. ముఖ్యంగా ప్రతీ హిందువు తప్పకుండా ఈ మూవీ చూడాలని కోరుతున్నా' అని బండి సంజయ్ చెప్పుకొచ్చారు.

వ్యాన్‌లో మొత్తం తొమ్మిదిమంది కుటుంబసభ్యులు ప్రమాణి స్తున్నారు. అయితే అ వ్యాన్‌పైకి వెనుక నుంచి టయోటా ఇన్నోవా దూసుకొచ్చిం ది. ప్రమాదం తీవ్రతకు ఎదురుగా ఉన్న ట్రక్‌ను వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు మరణించారు' అని తెలిపారు. సీఎం యోగి సంతాపం: ఈ ఘోర రోడ్డు ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ సీఎంయోగి అధిత్యనాథ్ సంతాపంతెలిపారు. బాధితకుటుంబ సభ్యు లు ధైర్యంగా ఉ ండాలన్నారు.. ప్రమాదంపై జిల్లా అధికార యంత్రా ంగానికి సీఎం కీలక అదేశాలకు జారీ చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సీఎం యోగి సూచించారు.

# ఫలించిన బండి సంజయ్ కృషి

**మొదటిపేజీ తరువాయి...**



కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : ప్రధాని మోడీజీ కలలు కన్న ప్రగతి ఫలాలు ఇలా ఒక్కొక్కటి సాకారం అవుతుండడంతో గర్వకారణంగా ఉందని, ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించే పార్కును ప్రారంభించడం.. యువతకు క్రీడలకు సౌకర్యాలను కల్పించేందుకు దోహదపడే స్పోర్ట్ కాంప్లెక్స్ ను ప్రారంభించడం.. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే డిజిటల్ స్మార్ట్ క్లాస్ లను ప్రారంభించడం నాకు మరిచిపోలేని మంచి అనుభూతిని మిగిల్చిందని కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గ్రుహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ అన్నారు. కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మనోహర్ లాల్ కట్టర్ మాట్లాడుతూ నా ప్రియమైన కరీంనగర్ పౌరులారా, నమస్తే. ఈ రోజు నేను మిమ్మల్ని పలకరించడానికి ఇక్కడికి వచ్చాను. నాకు ఈ అవకాశాన్ని కల్పించిన శ్రీ సంజయ్ బండి కి నా ధన్యవాదాలు. దేశం లానే తెలంగాణ రాష్ట్రం సుసంపన్నమైన రాష్ట్రం. ఈ భూమి యొక్క ధైర్యవంతుల పుత్రుల సహకారం ప్రశంసనీయం. మీరు చాలా కష్టపడి పని చేసే వ్యక్తులు ..కరీంనగర్ అంటేనే ధైర్యం మరియు పరాక్రమం. ఈ మట్టిలో ఏముందో నాకు తెలియదు. సాధారణంగా ప్రజలు చాలా ఉత్సాహంగా ఉంటారు. చాలా నిర్మాణాత్మకమైన, అర్థవంతమైన ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు కరీంనగర్ కు చెందిన బండి సంజయ్ కుమార్ ను నేను అభినందిస్తున్నాను. కరీంనగర్ కు చాలా ముఖ్యమైన లక్షణాలు ఉన్నాయని నేను విన్నాను, పవిత్రమైన గోదావరి నది ప్రవహించే నేల ఇది. ఈ భూమి సారవంతమైన పొలాలకు నిలయం. ఇది ఆధ్యాత్మిక భూమి. ఈ భూమి యొక్క సంస్కృతి వారసత్వం పట్ల దేశం గర్విస్తుంది. నేను హర్యానా ముఖ్యమంత్రిగా ఉన్న గత దశాబ్దంలో మనం 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' బంధనంలో ముడిపడి ఉన్నాము. మీ ఈ నగరాన్ని 'దక్షిణ కాశీ' అని కూడా పిలుస్తారు. కురుక్షేత్రంలోని కర్మభూమి నుండి వేములవాడ రాజన్న మరియు కొండగట్టు అంజన్న పవిత్ర భూమికి రావడం నాకు చాలా సంతోషంగా ఉ ందన్నారు. కరీంనగర్ లోని ఐదు డివిజన్లలో శుక్రవారం నుండి 2,660 ఇళ్లల్లో 24 గంటల పాటు నిరంతరాయంగా తాగునీటిని సరఫరా అందించడం అనేది ఒక చారిత్రాత్మకమైన విజయం. ఇలాంటి మహత్కార్యాన్ని నా చేతుల మీదుగా ప్రారంభింప చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. దీనికోసం పాటుపడిన నా సహచర మంత్రి, మీ కరీంనగర్ ఎంపీ.. స్థానిక ప్రజా ప్రతినిధులు, మేయర్ కి ప్రత్యేకంగా నా అభినందనలు తెలియజేస్తున్నన్నారు. ఒక ఆశయం పుట్టడం వేరు దాన్ని నెరవేర్చడం వేరు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇలా.. ప్రణాళికాయుతమైన అభివృద్ధిని నెరవేర్చడంతోనే ప్రజల నుంచి రాజకీయ నాయకుడికి మనిషి గుర్తింపు లభిస్తుంది. సేవకుడిగా మంచి పేరు అందుతుంది. నగరాల్లో జీవన నాణ్యతను మెరుపరిచేందుకు ప్రియతమ మోడీజీ కృషి చేస్తున్నారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మోదీ జీ దేశంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే సంకల్పాన్ని పెట్టుకున్నారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా దేశంలోని 74% గృహాలకు స్వచ్ఛమైన అందుబాటులోకి వచ్చింది. దీనివల్ల దేశవ్యాప్తంగా డయేరియా సంబంధిత మరణాలు మూడు లక్షల తగ్గాయి. సమీప భవిష్యత్తులోనూ అ మరణాల సంఖ్య తగ్గిపోతుంది. జల్ జీవన్ మిషన్ కింద దేశవ్యాప్తంగా 12 కోట్ల ఇండ్లకు నల్లా కనెక్షన్లు మంజూరు చేసినం. తెలంగాణలో 38 లక్షల 30 వేల ఇండ్లకు నల్లా కనెక్షన్లు అందించినం. తెలంగాణ లోని గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు అన్ని కుటుంబాలకు నల్లా కనెక్షన్లు ఉన్నాయంటే అది జల్ జీవన్ మిషన్ వల్లే. కానీ కొందరు మిషన్ భగీరథ పేరుతో మా ఘనతేనని బీఆర్ఎస్ ప్రచారం చేసుకుంది. "హర్ ఘర్ నల్ సే జల్ " పథకం కింద 2023 సంవత్సరంలోనే దేశవ్యాప్తంగా మూడు కోట్ల కనెక్షన్ ఇచ్చాం. మరో నాలుగేళ్ళల్లో దేశంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని కుళాయి ద్వారా అందించడమే మా కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. పెరుగుతున్న జనాభా ప్రజావసరాల దృష్ట్యా నేను నీటి నాణ్యత పెరగాల్సిన అవసరం ఉంది. ఈరోజు కరీంనగర్ కార్పొరేషన్ లో పైలెట్ ప్రాజెక్టు కింద ఐదు డివిజన్లో 4,055 ఇళ్లకు 24 గంటల పాటు తాగునీటిని అందించాలనే ఆశయం నెరవేరడానికి అంకురార్పణ చేయడం ఆనందంగా ఉంది. ఈరోజు ప్రారంభంలో భాగంగా 2,200 ఇళ్లకు 24 గంటల పాటు తాగునీటిని ప్రారంభించాం. మిగతావి త్వరలో అందుబాటులోకి వస్తాయి. రూ.18 కోట్ల వ్యయంతో ఇలా ప్రజలకు మేలు చేయడం సంతోషదాయకం. దేశంలో ఇలా ఎక్కువ ఇళ్లకు 365 రోజులపాటు తాగునీటిని అందించిన కరీంనగర్ కార్పొరేషన్ కు దక్కుతుందన్నారు. అందుబాటులో ఉన్న నీళ్లను సమృద్ధిగా పక్క ప్రణాళిక ప్రకారం ఉపయోగించుకోవడం అనేది ఒక మంచి పరిణామం. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నీటి వృధాను అరికట్టడం మన బాధ్యత.దేశవ్యాప్తంగా పలు కార్పొరేషన్లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు స్మార్ట్ సిటీ పథకాన్ని అమలులోకి తీసుకొచ్చాం. చాలా చోట్ల మంచి ప్రయోజనాలు ప్రజలకు దీని ద్వారా అందుతున్నాయి. కరీంనగర్ కార్పొరేషన్ కూడా స్మార్ట్ సిటీ నిధులను సమగ్రంగా వినియోగించుకుని అభివృద్ధిలో అదర్శంగా నిలుస్తుంది. మిగతా పట్టణాలతో పోలిస్తే కరీంనగర్లో స్మార్ట్ సిటీ పనులు చాలా బాగా జరిగాయి. నేను రోడ్డుపై వస్తున్నప్పుడు చూసాను. రోడ్లు చుట్టుపచ్చదనం బాగుంది. ప్రజలు ఆశించిన బహుళ రకాల ప్రయోజనాల ఫలితాలను అందించడమే స్మార్ట్ సిటీ ఆశయం. అందుకే స్మార్ట్ సిటీ మిషన్ కింద తెలంగాణలోని వరంగల్, కరీంనగర్ నగరాలకు రూ.1,116 కోట్ల నిధులు విడుదల చేసినం. 122 ప్రాజెక్టులకు సంబంధించి రూ.2,733 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నయ్. మిగతా నగరాలకు భిన్నంగా కరీంనగర్ కార్పొరేషన్ దీన్ని అచరణలో చూపించింది. స్మార్ట్ సిటీ కింద కరీంనగర్ కు రూ.826 కోట్లు వచ్చాయి. ఇందులో కేంద్రం నుండి రూ.428 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.398 కోట్లు విడుదలయ్యాయి. మిగతా పనులు కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయండి. స్మార్ట్ సిటీ నిధులను గత ప్రభుత్వం దారి మళ్లిస్తే గళమెత్తిన నాయకుడు మీ బండి సంజయ్. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలో ఈ అంశంపై నిలదీశారు. దారి మళ్లించిన నిధులను వడ్డీతోసహా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఆదేశాలు జారీ చేయించేలా చేసిన ఘనత సంజయ్ దే. ఇయాళ కరీంనగర్ లో కేంద్రం విడుదల చేసిన నిధులన్నీ ఖర్చవుతున్నాయంటే అ క్రెడిట్ బండి సంజయ్ కే దక్కుతుంది.అమృత్-1 ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పథకాలను తాగునీటి కోసం కరీంనగర్ కార్పొరేషన్ లో సమగ్రంగా వినియోగించారు. ఫిల్టర్ బెడ్ల నిర్మాణము.. ఓవర్ ట్యాంకుల నిర్మాణం చేపట్టి ప్రతిరోజు తాగునీటిని అందిస్తున్న నగరంగా కరీంనగర్ కు కీర్తిని అందించారు. ఇప్పుడు ఒక అడుగు ముందుకేసి అమృత్-2.0 ద్వారా కూడా మంచి ఫలాలను అందించాలి. వచ్చిన నిధులను మంచిగా వినియోగించండి. నగరంలో కలిసిన విలీన గ్రామాలకు అవసరమైన వ్యవస్థను అభివృద్ధి పరంగా అందించండి.సమీప భవిష్యత్తులో కరీంనగర్ స్మార్ట్ సిటీ దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలవాలి. మా కరీంనగర్ ఎంపీ సొంతూరైన ఈ కార్పొరేషన్ మిగతా పట్టణాలకు పోటీగా అభివృద్ధి విషయంలో ముందుకు సాగాలని అకాంక్షిస్తూ నా వంతు సహకారం ఎల్లప్పుడూ బండి సంజయ్ కు, ఈ కరీంనగర్ ఉంటుందని తెలియజేస్తున్నాను.సఫాయిమిత్ర సురక్ష చాలెంజ్ 2022లో కరీంనగర్ కార్పొరేషన్ జాతీయ స్థాయిలో రెండవ స్థానంలో నిలవడం అభినందనీయం. పారిశుద్ధ్య పనులు విషయంలో కార్మికులు కనబరిచే శ్రద్ధకు.. మీరు సరైన భద్రత కల్పించడం మంచి విషయం. సపాయిసురక్ష చాలెంజ్ లో భాగంగా కరీంనగర్ కార్పొరేషన్ కు రాష్ట్రపతి చేతుల మీదుగా రూపాయిలు నాలుగు కోట్ల క్యాష్ ప్రైస్ అందుకున్నందుకు అభినందనలు.

కరీంనగర్లో చెత్త చెదరం లేకుండా చూసే విషయంలో ఇక్కడి అధికారులు సిబ్బంది బాగా పనిచేస్తున్నారు.నాకు బాగా గుర్తుంది... కరోనా సమయంలో ఒకేసారి 13 పాజిటివ్ కేసులు ఈ కరీంనగర్ లోనే మొదటిసారి వచ్చాయి. అ సమయంలో మొదటిసారి గెలిసిన ఎంపీ బండి సంజయ్.. ఫ్రంట్ లైన్ వారియర్లైన వైద్య సిబ్బందికి అండగా నిలిచి అతనే నేరుగా.. జిల్లా అస్పత్రిని సందర్శించిన వార్తలు నేను చూశాను. అన్నింటికన్నా ముఖ్యంగా కరీంనగర్ కార్పొరేషన్ లో క్వారెంటైన్ విధానాన్ని మొదటిసారి అవలంబించి కరోనాను వ్యాప్తి చెందకుండా అరి కట్టారు. అంతేకాకుండా వ్యాక్సినేషన్ విషయంలోనూ ఇక్కడే మొదటిసారి ఫస్ట్ డోసు అందరికీ పూర్తి చేసి అదర్శంగా నిలిచారు.వాటర్ ప్లస్ కార్యక్రమంలో భాగంగా.. కరీంనగర్ కార్పొరేషన్ లో వాడిన నీటిని మళ్లీ యుటిలైజేషన్ చేసే విషయంలో 2023లో మంచి ప్లేస్ కరీంనగర్ కు వచ్చింది. కేంద్ర ప్రభుత్వ పథకాలు అయినా రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అయినా వాటిని.. ప్రభుత్వాలు ఇచ్చే నిధులను సక్రమంగా వినియోగించు కోవడంలో కరీంనగర్ ముందంజలో ఉ ంది. కరీంనగర్ స్మార్ట్ సిటీ లో భాగంగా కమాండ్ కంట్రోల్ అధునికరించారు దీన్ని ద్వారా ప్రజల భద్రతకు మరింత మేలు జరుగుతుంది. స్మార్ట్ క్లాసులో ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన బోధన అందుతుంది. అన్నింటికన్నా ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల కోసం పట్టణాల్లో అమలు చేస్తున్న.. పీఎం స్వనిధి పథకం అమలు విషయంలో కరీంనగర్ దేశంలో రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ దాదాపు 12,000 మంది వీధి వ్యాపారుల కు కేంద్ర ప్రభుత్వం నుంచి రుణసహాయం అందుతుంది. పీఎం స్వనిధి కింద దేశవ్యాప్తంగా 67 లక్షల 90 వేల మందికి లబ్ది చేస్తే... తెలంగాణలో 4 లక్షల 25 వేల మందికి లబ్ది జరిగింది. పీఎం ముద్ర పేరిట దేశవ్యాప్తంగా రూ.30 లక్షల కోట్ల (కొలెటరాల్ ఫ్రీ లోన్స్) రుణాలను 50 కోట్ల మంది ఖాతాల్లో జమ చేసినం. తెలంగాణలో 73 లక్షల అకౌంట్లలో రూ.73 వేల కోట్లు జమ చేసినం. తెలంగాణ విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నా. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి. ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని మా ప్రభుత్వం గత పదేళ్లలో 10 లక్షల కోట్లకు పైగా నిధులను తెలంగాణ అభివృద్ధి కోసం, ఇక్కడి ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేసింది. పన్నుల రూపేణా రూ.2.3 లక్షల కోట్లు, వివిధ పథకాల కింద రూ. 6.2 లక్షల కోట్లు తెలంగాణకు కేటాయించినం. గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ కింద తెలంగాణకు గత పదేళ్లలో రూ.1 లక్ష కోట్లు కేటాయించినం. ఈ ఆర్థిక (2024-25) సంవత్సరంలోనే గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ రూపంలో రూ.21 వేల 636 కోట్లను కేటాయించేలా బడ్జెట్ అంచనాలను రూపొందించినం. దురదృష్టమేందంటే కేంద్రం కేటాయించిన నిధులను సకాలంలో ఖర్చు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోంది. యుటిలైజేషన్ సర్టిఫికేట్ (యూసీ) ను సమర్పించడంలో జాప్యం చేయడంవల్ల కేంద్రం రావాల్సిన నిధులు కూడా అగిపోతున్నాయి. ఇగ ఖర్చు చేసిన తెలంగాణలో రోడ్ల నిర్మాణం కోసమే రూ.1 లక్షా 20 వేల కోట్లు, వడ్ల కొనుగోళ్ల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేసినం. రీజనల్ రింగ్ రోడ్డు కోసం రూ.26 వేల కోట్లు ఖర్చు చేస్తున్నం. తెలంగాణలో రైల్వే లేన్, స్టేషన్ల అభివృద్ధికి గత పదేళ్లలో రూ.32 వేల 946 కోట్లను కేటాయించి రాష్ట్రంలో రైల్వే స్టేషన్ల రూపురేఖలే మారుస్తున్నం. ఈ ఒక్క అర్థిక (2024-25) సంవత్సరంలోనే రైల్వే బడ్జెట్ లో తెలంగాణకు రూ.5 వేల 336 కోట్లను కేటాయించినం. ఇక సంక్షేమ పథకాల విషయానికొస్తే... దేశవ్యాప్తంగా 52 కోట్ల 20 లక్షల మందికి 'జన్ ధన్' పేరిట బ్యాంకు ఖాతాలను ప్రారంభిస్తే.. అందులో తెలంగాణలోని 1 కోటి 20 లక్షల ఖాతాల్లోకి నేరుగా కేంద్రం వివిధ సంక్షేమ పథకాల సబ్సిడీని జమ చేస్తున్నం. అట్లాగే పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన కింద దేశవ్యాప్తంగా 20 కోట్ల మందికి జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నం. తెలంగాణలో 69 లక్షల 80 వేల మంది ఈ పథకంలో కొనసాగుతున్నారు. అట్లాగే పీఎం సురక్షా బీమా యోజన కింద దేశవ్యాప్తంగా 44 కోట్ల 50 లక్షల మంది బీమా పథకంలో చేరితే, తెలంగాణలో 1 కోటి 50 లక్షల మంది కొనసాగుతున్నరు. గరీబ్ కళ్యాణ్ యోజన కింద దేశ వ్యాప్తంగా 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ అందిస్తున్నం. తెలంగాణలో 1 కోటి 91 లక్షల మంది లబ్ది పొందుతున్నారు. ఉచితంగా బియ్యం అందించే పథకాన్ని 2029 వరకు కొనసాగించాలని నిర్ణయించినం. స్వచ్ఛ భారత్ కింద 11 కోట్ల 78 కోట్ల మరుగుదొడ్లు నిర్మించినం. తెలంగాణలో 31 లక్షల 27 వేల టాయిలెట్లు నిర్మించి మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించినం.

# ట్రంప్ దూకుడుపై తొలిదెబ్బ

**మొదటిపేజీ తరువాయి...**



పారిస్ ఒప్పందంతో పాటు డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదొలగడం, ప్రభుత్వ ఉద్యోగుల ఇంటి నుంచి పని విధానాన్ని రద్దు చేయడం, ప్రభుత్వ నియామకాలపై నిషేధం, క్యాపిటల్ హిల్‌పై దాడిచేసిన వారికి క్షమాభిక్ష పెట్టడం, వలస వచ్చిన వారి పిల్లలకు జన్మతః వచ్చే పౌరసత్వ రద్దు నిర్ణయం ఉన్నాయి. దీంతో ట్రంప్ నిర్ణయంపై డెమెక్రాట్‌ల నేతృత్వంలోని వాషింగ్టన్, అరిజోనా, ఇల్లినాయిస్, ఓరేగాన్ రాష్ట్రాలు కోర్టును సియాటిల్ ఫెడరల్ కోర్టును అశ్రయించాయి. అమెరికా రాజ్యాంగం 14వ సవరణ ప్రకారం.. పౌరసత్వ చట్టం నిబంధనలకు ట్రంప్ అదేశాలు వ్యతిరేకమని వాదించాయి. అమెరికాలో పుట్టిన ఎవరికైనా పౌరసత్వం లభిస్తుందని న్యాయవాదులు వాదించారు. దీంతో సియాటిల్ డిస్ట్రిక్ జడ్జ్ జాన్ కాఫ్నర్.. జన్మతః పౌరసత్వ రద్దు కార్యనిర్వాహక అదేశాలను తాత్కాలికంగా నిలుపుదల వేస్తూ తీర్పు ఇచ్చారు. ఇక పౌరసత్వ రద్దుకు సంబంధించి ఇప్పటికే 22 రాష్ట్రాలు, పలు పౌరసంఘాలు కోర్టుల్లో పలు దావాలు వేశాయి.

# బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించండి

**మొదటిపేజీ తరువాయి...**

ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉ న్నందునభక్తులకు అన్ని సౌకర్యాలు



కల్పింస్తూ వేడుకలు నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటికే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు సంబంధించి అయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించామన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలను లోకల్ కేబుల్ టీవీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ పరిసరాల్లో శానిటేషన్, క్లీనింగ్ సమస్యలు రాకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు దాతలు విరాళాలను ప్రకటించారు. సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుచిత్ర, ఈవో సుధాకర్, పలువురు దాతలు, నాయకులు పాల్గొన్నారు.

భద్రతల లేకుండా, జీవితంలో ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియకుండా చేస్తున్నారు. నిజానికి ఈ సమయంలో అయినా ఇక ఉద్యోగాలకు భద్రత కల్పించేలా, పనిగంటలు నిర్దేశించే లా కఠిన చర్యలకు ప్రభుత్వాలు ఉపక్రమించాలి. నిజానికి పనిచేసే ప్రదేశంలో మంచి వాతావరణం ఉంటే చెప్పకుండానే ఉద్యోగులు శ్రమిస్తుంటారు. ఇక అసలు విషయానికి వస్తే....వారానికి 90 పని గంటలు ఉండాలంటూ ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రమణ్యన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు అయన దుర్మార్గపు వర్గ స్వభావాన్ని బట్టబయలు చేసాయి. 'ఇంట్లో కూర్చుని ఏం చేస్తారు? భార్యను ఎంతసేపు తదేకంగా చూస్తూ కూర్చుంటారు? అదివారం పూట కూడా పనిచేయించలేక పోతున్నందుకు బాధపడుతున్నాను' అని అయన అన్నారు. కొన్నాళ్ల క్రితం ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కూడా ఇటువంటి వ్యాఖ్యలే చేసిన విషయం తెలిసిందే. వారానికి 70గంటలు పనిచేయాలని నారాయణమూర్తి అప్పట్లో చెప్పారు. ఇప్పుడు సుబ్రమణ్యన్ మరో 20 గంటలు అదనంగా కలిపి 90 గంటలు వారానికి పనిచేసి తీరాలంటున్నారు. అలా చేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని అయన చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలపై కార్మికలోకం సహజంగానే అగ్రహిస్తోంది. ఇది పారిశ్రామిక విప్లవం తొలినాళ్లలో కనిపించిన బానిస మనస్తత్వానికి నిదర్శనం. దీనిని అదిలోనే అరికట్టాలి. కేంద్రం దీనిపై ఎలాంటి స్పందనా చూపలేదు.అందుకే విపక్షాలు పార్లమెంట్ సమావేశాల్లో దీనిని ప్రస్తావించి , ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారి మనస్తత్వాన్ని ఎండగట్టాలి. అవసరమైతే కార్మిక చట్టాలను బలోపేతం చేసేందుకు పూనుకోవాలి. పనిదినాలు, సెలవులు,కార్మిక చట్టాలు చట్టుబండలు అవుతున్న వేళ వీరు ఇలా రెచ్చిపోతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఉద్యోగులను యంత్రాలుగా చూస్తున్నారు. భారతీయ కార్మికుల రక్త, మాంసాలను దోచుకోవడానికి పోటీ పడుతున్నారన్న భావన కలుగుతోంది. ఇలాంటి వారిని నిగ్గదీయాలి. ఇదే సమయంలో కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అన్న అలోచన చేయాలి. ఐటి ఉద్యోగులే కాకుండా చిన్నాచితక కంపెనీలు, రియల్ ఎస్టేట్‌లో పనిచేస్తున్న దినసరి కూలీలు ఇష్టపికే వెట్టి చాకిరీ చేస్తున్నారు. ఇలాంటి వారి గురించి అరా తీయాలి. కార్పొరేట్ ప్రపంచంలో కూడా సుబ్రమణ్యన్ వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. హర్ష్ వర్ధన్ గోయెంకా, ఆనంద్ మహీంద్ర తదితరులు ఆ వ్యాఖ్యలలోని హేతుబద్ధతను తప్పు పట్టారు. కార్పొరేట్-మతశక్తుల కూటమిగా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా పనిగంటలను పెంచేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా లేబర్‌కోడ్‌లను రూపొందిం చింది. ప్రస్తుతమున్న గరిష్ట పనివేళలను మార్చడానికి ఆ కోడ్‌లలో ప్రతిపాదించింది. కార్మిక సంఘాల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో లేబర్ కోడ్‌లను ఇంకా నోట్గి÷ చేయలేదు. మరోవైపు వివిధ రాష్ట్రాల్లో ఉన్న కొన్ని బిజెపి ప్రభుత్వాలు కూడా పనిగంటలు పెంచేందుకు చట్టాలు తీసుకు రావడానికి చేస్తున్న ప్రయత్నాలను కార్మిక సంఘాలు అడ్డుకుంటున్నాయి. ఉత్పత్తిని పెంచడానికి, ఆర్థిక వృద్ధిని సాధించడానికి కార్మికులు ఎక్కువ గంటలు పని చేయాలని కొన్ని కార్పొరేట్ శక్తుల మాదిరిగానే ప్రభుత్వాలు కోరుకుంటుం డటం గమనార్హం. ఇది కార్మికుల రక్తమాంసాలతో కార్పొరేట్లకు లాభాలను వండి, వడ్డించే దుర్మార్గ చర్య! పనిగంటలు పెంచితే కార్మికులు గుండెపోటుతో మరణించే అవకాశం ఉందంటూ ప్రపంచ అరోగ్య సంస్థ చేసిన హెచ్చరిక ఈ సందర్భంగా గర్తించాలి. నిజానికి మనిషి పనిచేయడానికి కొన్ని గంటలు మాత్రమే అవకాశం ఉంటుంది. ఆ తరవాత విశ్రాంతి కూడా అంతే ముఖ్యం. కొంత ఉల్లాసం కూడా అవసరం. అలా చేయలేకపోతే మనిషి శరీరం పనిచేయదు. మెదడు ఆలోచించదు. మొద్దుబారి పోతుంది. నిజానికి దేశాభివృద్ధికి ఆటకం కలిగిస్తున్న అంశాలేమిటి? ప్రస్తుత సంవత్సరం జిడిపి 6.4 శాతానికి తగ్గుతుందని, నాలుగేళ్లలో ఈ స్థాయి పతనం ఎప్పుడూ లేదని జాతీయ గణాంకాల సంస్థ తెలిపింది. ప్రజల వద్ద కొనేందుకు డబ్బు లేకపోవడంతో దేశీయ మార్కెట్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కుంటున్న ఫలితమిది. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న వారి వాస్తవ ఆదాయంలోఎటువంటి పెరుగుదల లేదు. దానికి తోడు ద్రవ్యోల్బణం వెంటాడుతోంది. నిరుద్యోగం ఏటికేడాది పెరుగుతూనే ఉంది. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి ప్రభావాలు మార్కెట్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమ వ్యయాన్ని తగ్గిస్తోంది. రైతుల పంటలకు కనీస మద్దతు ధర లభించడంలేదు. ఉపాధిహామీ నిధుల్లోనూ కేంద్రం కోత పెట్టింది. కార్మికులు శ్రమించి అధికోత్పత్తి చేసినా మార్కెట్లలో కొనే నాధుడు లేని పరిస్థితి నెలకొంది. ఈ అస్తవ్యస్థ విధానాలు మారాలి. సరైన విశ్రాంతి, వినోదంతోనే కార్మికలోకం అసాధ్యమైన విజయాలను సైతం సుసాధ్యం చేస్తుందన్న నిజాన్ని పాలకవర్గాలు గుర్తించాలి. ఎనిమిది గంటల పని హక్కును పోరాడి సాధించుకున్న కార్మికవర్గం మళ్లీ అలాంటి పోరాటాలు చేసైనా దానిని నిలబెట్టుకోవాల్సిన అవసరాన్ని తాజా ఘటనలు గుర్తు చేస్తున్నాయి. ఈ క్రమంలో కేంద్రం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలి. మనుషులను బానిసలుగా భావించే వర్గాలను గుర్తించి చీల్చి చెండాడాలి.



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : ప్రధానమంత్రి అవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో ఎనిమిది శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని సీఎం తెలిపారు. పీఏఎంవై (యూ)తోపాటు పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖల పనితీరుపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. బేగంపేటలోని హోటల్ ఐటీసీ కాకతీయలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ తో అర్బన్ అండ్ పవన్ సెక్టర్‌పై జరిగిన సమీక్షా సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపర్యటనలో ఉన్న కేంద్రమంత్రి ఖట్టర్ ఉదయం కరీంనగర్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ చేరుకుని సిఎంతో సమీక్షించారు. పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టవిటీ తక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్-2 కింద అరు కారిడార్లను గుర్తించామని మనోహర్‌లాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కారిడార్ -4: నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్-5: రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్-6: ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్-7: మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్-8: ఎల్ బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్- 9: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని వివరించారు. మొదటి అయిదు కారిడార్ల (76.4 కిమీ) కోసం డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తెచ్చారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సీఎస్ఎంపీని గుర్తించి నిధులు సమకూర్చాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్‌ను నోటిఫై చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. వరంగల్‌లో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యూజీడీ) పథకాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

## మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే..కెసిఆర్ సిఎం

## సిరిసిల్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కెటిఆర్

రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మళ్లీ ఎన్నికలు రాగానే ప్రజలు తగిన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, సిఎంగా కెసిఆర్ ఉంటారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఏ కెటిఆర్ అన్నారు. సిరిసిల్లలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో స్థానిక తెలంగాణ భవన్‌లో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ..పదవీకాలం పూర్తయిన మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. బిఆర్ఎస్‌కు పోయింది అధికారమే కానీ ప్రజల అభిమానం కాదని, మనలోని పోరాట పటిమ దూరం కాలేదని అన్నారు. కాంగ్రెస్‌తో బిఆర్ఎస్‌ను ప్రజలు పోల్చుకుని చూస్తున్నారని, గత పాలనలో ప్రజలు ఒక్కరోజు కూడా కష్టాలు పడలేదన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు కాంగ్రెస్‌పై తిరుగబడుతున్నారని అన్నారు. ప్రజాపాలనలో గత సంవత్సరం డిసెంబర్ నెలలో కోటి అరు లక్షల మంది దగ్గర దరఖాస్తులు తీసుకోగా, వాటిని బుట్టదాఖలు చేసి మళ్లీ దరఖాస్తులు కోరడంతో కేవలం జిరాక్స్ సెంటర్ల వారు మాత్రమే బాగుపడుతున్నారని వ్యాఖ్యానించారు. గ్రామసభల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరు వల్ల ప్రజలు అధికారులపై తిరగపడుతున్నారని, దీనివల్ల అధికారులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నదన్నారు. గ్రామ సభలకు కాంగ్రెస్ మంత్రులు, శాసనసభ్యులు ఎందుకు హాజరవడం లేదని నిలదీశారు. సోషల్ మీడియాపై కేసులు పెట్టడం, జైళ్లకు పంపడంపై దృష్టి తగ్గించి పాలనపై దృష్టి సారించాలని రేవంత్ సర్కార్‌కు హితవు పలికారు. ప్రభుత్వ ఏడాది పాలనలో రూ. లక్షా 40 వేల కోట్లు అప్పులు తెచ్చారన్నారు. గ్రామాల, పట్టణాల అభివృద్ధికి కొత్తగా నిధులివ్వకపోగా గతంలో బిఆర్ఎస్ ఇచ్చిన నిధులను నిలిపివేశారన్నారు. కాంగ్రెస్ నేతల మాటలు కోటలు దాటుతున్నాయని, చేతలు మాత్రం గడుప దాటడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రణాళికాబద్ధంగా పనిచేయడం వల్ల గ్రామాలు పట్టణాలు వృద్ధి సాధించాయన్నారు. దేశంలో 3 శాతం కన్నా తక్కువ జనాభా ఉన్న తెలంగాణకు స్వచ్ఛతలో 30 శాతం అవార్డులు వచ్చాయన్నారు. సమష్టి కృషితోనే ఇది సాధ్యపడిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఎప్పుడు అడ బిడ్డలు నీటికోసం బిందెలు, కుండలతో రో÷-డదెక్కలేదన్నారు. తెలంగాణలో ప్రస్తుతం క్రైమ్ రేట్ పెరిగిందని, మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని, గాలి మోటార్లలో తిరుగుతున్న మంత్రులు, ముఖ్యమంత్రి ప్రజా సమస్యలను గాలికి వదిలేశారన్నారు. కోటి 67 లక్షల మంది మహిళలు మహాలక్ష్మి పథకం క్రింద ఇచ్చే రూ.2500 కోసం ఎదురుచూస్తున్నారన్నారు. తులం బంగారం ఎటుపాయె అన్నారు.100 రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని 400 రోజులు గడిచినా ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు.ఈ కార్యక్రమంలో పారర్టీ నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, మాజీ ఎంఎల్ఏ సుంకె రవిశంకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్లు జిందం కళచక్రపాణి, రామతీర్థపు మాధవిరాజు, కౌన్సిలర్లు ఇతరులు పాల్గొన్నారు.



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బ్జడెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను నార్త్ బ్లాక్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర అర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బడ్జెట్ తయారీ పక్రియలో పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి హల్వాను నిర్మలా సీతరామన్ స్వయంగా పంచిపెట్టారు. కేంద్ర అర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి, ఉన్నతాధికారులు తుహిన్‌కాంత్ పాండే, అజయ్ సేథ్ తదితరులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా ఎనిమిదోసారి. ఓ వైపు జీడీపీ వృద్ధి మందగించిన వేళ (6.4 శాతం నమోదు కావొచ్చని అంచనా) 2025-26 అర్థిక సంవత్సరానికి అమె బడ్జెట్ ప్రతిపాదించనున్నారు. ఈ సారి కూడా డిజిటల్ రూపంలోనే బ్జడెట్ ప్రవేశపెట్టనున్నారు. గడిచిన నాలుగు బడ్జెట్లుగా ఇదే పద్ధతిని అనుసరిస్తున్నారు. బ్జడెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది - పార్లమెంట్‌లో దానిని ప్రవేశపెట్టేవరకు అ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే దాదాపు మరో వారం రోజుల పాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బ్జడెట్లోని ముద్రణ పక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్-ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడీ

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : తెలంగాణలో ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణపై ముసాయిదా బిల్లు సిద్ధమైంది. ఈ మేరకు ముసాయిదా బిల్లును విద్యా కమిషన్ ఛైర్మన్ అకునూరి మురళీ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. ఫీజుల నియంత్రణ కమిషన్ ఏర్పాటుకు విద్యా కమిషన్ సిఫార్సు చేసినట్టు సమాచారం. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ట్యూషన్ ఫీజులు తల్లిదండ్రులను బెంబేలెత్తిస్తున్నాయి. ప్రభుత్వ నియంత్రణ లేకపోవడం, యాజమాన్యాలు ఏటా సగటున 10-15 శాతం పెంచుకుంటూ పోతుండటంతో ప్రధానంగా చిరుద్యోగులు, మధ్య తరగతి కుటుంబాలకు పెను భారంగా మారాయి. జీవో 91 ప్రకారం కలెక్టర్లు ఛైర్మన్‌గా ఉండే జిల్లా ఫీజుల నియంత్రణ కమిటీ (డీఎఫ్ఆర్‌సీ)లకు నియంత్రించే అధికారం ఉందని గతంలో భావించే వారు. అయితే డీఎఫ్ఆర్‌సీలకు ఆ అధికారం లేదని, రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలోని కమిటీలకు మాత్రమే అధికారం ఉంటుందని సుప్రీంకోర్టు 2016 సెప్టెంబరు 19న తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో ఫీజుల నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వం ముసాయిదా బిల్లు తయారీ బాధ్యతను విద్యా కమిషన్ ఛైర్మన్ అకునూరి మురళికి అప్పగించింది. ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కోర్సులకు టీఏఎఫ్ఆర్‌సీ ఉన్నట్లుగానే రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు రాష్ట్రస్థాయిలో ఒక కమిటీని నియమించాలని, దానికి హైకోర్టు విశ్రాంత జడ్జి ఛైర్మన్‌గా ఉండేలా ప్రభుత్వానికి సిపారసు చేయాలని తెలంగాణ విద్యా కమిషన్‌కు హైదరాబాద్ స్కూల్స్ పేరెంట్స్ అసోసియేషన్(హెచ్ఎస్‌పీఏ) విన్నవించింది. ఈ మేరకు సంఘం సంయుక్త కార్యదర్శి వెంకట్, ఇతర ప్రతినిధులు ఇటీవల కమిషన్ ఛైర్మన్ అకునూరి మురళి, సభ్యుడు అచార్య పీఎల్ విశ్వేశ్వర్‌రావులకు వినతిపత్రం అందజేశారు. ప్రతి సంవత్సరం ఫీజులను పెంచుకోవడం కాకుండా ఇంజినీరింగ్ కళాశాలల తరహాలో మూడేళ్లకోసారి అడిట్ నివేదికలను పరిశీలించి మాత్రమే పెంపును నిర్ణయించాలని కోరారు. సమస్యలను పరిష్కరించేందుకు గ్రీవెన్స్ విభాగాన్ని కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా 2009 నుంచి ఫీజుల నియంత్రణపై వచ్చిన జీవోలు, ఆదేశాలు, హైకోర్టు కార్యకలాపాలు తదితర వాటితో కూడిన పుస్తకాన్ని అందజేశారు.

# అమ్మాయిలకు సాధికారత ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి24 : జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అమ్మాయిలకు శుభాకాంక్షలు తెలుపుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. అమ్మాయిలకు సాధికారత ఇవ్వండి.. ప్రపంచాన్ని మార్చండి అని కేటీఆర్ పేర్కొన్నారు. ధైర్యవంతులైన, తెలివైన అమ్మాయిలు.. మీరే భవిష్యత్.. ప్రకాశిస్తూ, కష్టపడుతూ, ప్రపంచాన్ని మారుస్తూ ఉండండి అని కేటీఆర్ సూచించారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ సందర్భంగా, మీ అందరితో ఒక రహస్యాన్ని పంచుకుంటాను.. ఈ ప్రపంచంలో అత్యుత్తమ వ్యక్తులు ఎవరైనా ఉన్నారంటే.. పెద్ద కలలు కలిగిన చిన్నారులు మీరే అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రపంచాన్ని పాలించండి.. ఎవరూ ఆపేందుకు ప్రయత్నించినా విశ్రమించకండి.. మీరు కచ్చితంగా ఈ ప్రపంచాన్ని మరింత మెరుగ్గా, అద్భుతమైన ప్రదేశంగా మార్చుతారు అని కేటీఆర్ కొనియాడారు.

# ప్రభుత్వ విప్‌కు తగిలిన నిరసన సెగ



యాదాద్రి భువనగిరి, జనవరి24 : రాష్ట్రంలో గ్రామసభలు, వార్డు సభలు తీవ్ర గందరగోళం మధ్య కొనసాగుతున్నాయి. ప్రజా ప్రతినిధులు, అధికారుల అలసత్వంపై ప్రజలు తిరగబడుతున్నారు. తాజాగా యాదాద్రి భువనగిరి జిల్లా అత్మకూరు(ఎం)లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ప్రజల నుంచి నిరసన సెగ ఎదురైంది. వివరాల్లోకి వెళ్తే..అత్మకూరు(ఎం)లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు ముఖ్యఅతిథిగాబీర్ల ఐలయ్య హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై గ్రామస్తులు నిలదీశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. జాబితాలో ఉన్న పేర్లు చదవడం కాదు.. అర్హులైన వారి పేర్లను ఇప్పుడే ఇక్కడే గ్రామ సభలో ప్రకటించాలని నిలదీశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి అందోళనకారులకు సర్దిచెప్పారు.

జాబితాలో పేర్లు రాలేదని ఎవరూ అందోళన చెందాల్సిన పని లేదని జాబితాలో పేరు ఉంటే ఉన్నట్లు. లేకపోతే రానట్లు కాదని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయా పట్టణం, గ్రామాల్లో జరుగుతున్న సభలను ఉద్దేశించి దామోదర్ రెడ్డి మాట్లాడారు. పేదవాళ్ళల్లో బహు పేదవాళ్ళకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,



రైతు భరోసా ఇలా ఏ పథకం అయినా అర్హత ఉన్న వారికే అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జరిగే గ్రామ సభల్లో ప్రకటించే జాబితాలో అర్హత ఉండి పేరు రాకపోతే ఆ గ్రామ సభల్లోనే మళ్ళీ దరఖాస్తు ఫారం పైన దరఖాస్తులు రాసి ఇచ్చినా వాటి ఆధారంగా అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలోనే మంచి చేసే ప్రభుత్వాన్ని విమర్శించడం తగదన్నారు. ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి కూడా ఒక పేదవాడికి కూడా న్యాయం చేయలేకపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజా ప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్వలేక అవాకులు చవాకులు పేలుస్తుందన్నారు. ఈ పథకాలపై ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు.

పథకాలకు సంబంధించి తమ దరఖాస్తులు అందచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా గ్రామ సభలు 12,861, వార్డు సభలు 3,487 మొత్తం 16,348 నిర్వహించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ గ్రామ సభలలో పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్య ఆశీస్సులతో పి ఎస్ ఎస్ ఎం సిద్దిపేట ఆధ్వర్యంలో ఈనెల 26 తేదీన ఆదివారం సిద్దిపేట పట్టణంలో ఉదయం 10:00 గంటల నుండి 12:00 గంటల వరకు నాలుగు కిలోమీటర్ల మేర మహా కరుణ మెగా శాకాహార ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర పిరమిడ్ సేవాదళ్ అధ్యక్షుడు ధ్యాన గద్దర్ భూపతి రాజు తెలిపారు. అనంతరం తాడూరి బాలా గౌడ్ ఫంక్షన్ హాల్ లో జరిగే ధ్యాన మహాసభ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమాల్లో సుమారు 2000 మంది ధ్యానులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ ఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడుఈశ్వరయ్య, ఉపాధ్యక్షుడు వీరేశం, బాలయ్య, సభ్యులు రామచంద్రం రెడ్డి, వెంకటేశ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఓసిడి అద్వర్యంలో రక్తదాన శిబిరం



మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : మెదక్ పట్టణంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిర%శీ% విజయవంతమైంది.. అల్ ఇండియా అర్గనైజేషన్ అఫ్ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని హెల్ప్ ఆసుపత్రి లో నిర్వహించిన శిబిరంలో జిల్లాలోని మెడికల్ షాప్ యజమానులు పాల్గొని రక్త దానం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,జిల్లా ప్రభుత్వ రక్త నిధి కేంద్రం వారు పాల్గొన్నారు. రక్తదానం మహాదానమని, ప్రతి ఒక్కఆరోగ్య వంతులు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి అపదలో ఉన్న వారికి సహాయం చేయాలని పలువురు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కోశాధికారి, జిల్లా అధ్యక్షులు తడుపునూరి రాజు, రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ దేమే యాదగిరి, అసోసియేషన్ మెదక్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన దాతలు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

## అడుగంటిన కూడవెళ్ళి వాగు

-వాగు పైన ఆశతో వేల ఎకరాల్లో వరి నాట్లు వేసిన రైతులు

-తూతూ మంత్రంగా మల్లన్నసాగర్ నీటి విడుదల



దుబ్బాక, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. గ్రౌండ్ వాటర్ క్రమక్రమంగా అడుగంటుతున్నాయి. కూడవెల్లి వాగుపై కోటి ఆశలు పెట్టుకున్న రైతులకు కన్నీళ్ళే ఎదురవుతున్నాయి. కూడవెల్లి వాగు పై అధారపడి వాగు పరీవాహక రైతులు వరి పంట సాగు చేస్తుంటారు అయితే ప్రతి సారి మల్లాన్నసాగర్ నుండి నీటి విడుదల చేస్తారనే అశతో ఈ సారి కూడా పెద్ద మొత్తంలో నాట్లు వేశారు. అనుకున్న సమయానికంటే ముందే వాగులో నిరు అడుగంటడంతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు. మల్లన్నసాగర్ వాగు నుండి విడిచిన నీళ్ల మధ్యలోనే ఆపేసారని స్థానిక ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని ప్రభుత్వం వెంటనే నీటిని విడుదల చేసి రైతులను అదుకోవాలని ఎనగుర్తి బొప్పాపూర్, అకారం రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## టి హెచ్ ఆర్ అడ్వాన్స్ గిఫ్ట్...!!

-పది విద్యార్థుల కు కెసిఆర్ డిజిటల్ కేంటెంట్

-సాంకేతిక పరిజ్ఞానం తో మేధస్సు కు పదును

-స్కూల్ లో స్పెషల్ స్టడీ, ఇక ఇంట్లో డిజిటల్ స్టడీ..

-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు..



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాగ సిద్దిపేట అన్ని రంగాల్లో ఆదర్శం గా నిలుస్తుంది.. అదే స్ఫూర్తి తో విద్యారంగం లో అభివృద్ధి లో ఆదర్శంగా నిలిచింది.. నేటి యువతరం డిజిటల్ , మొబైల్ వైపు విశృంఖలంగ విస్తరిస్తోంది.. ఆదిశగా మాజీ మంత్రి హరీష్ రావు గత సంవత్సరం ఫలితాలను రెట్టింపు వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. గత సంవత్సరం నుండి డిజిటల్ కంటెంట్ రూపం లో జిల్లా లోని పదవ తరగతి విద్యార్థుల కు బుక్స్ పంపిణి చేశారు. అదే స్ఫూర్తి తో ఈ సంవత్సరం సిద్దిపేట నియోజకవర్గం లోని పదవ తరగతి విద్యార్థుల కు హరీష్ రావు ఇవ్వనున్నారు. ఒక వైపు ఉత్తరం మరో వైపు పాఠశాల లో ప్రత్యేక తరగతులు వీటితో పాటు సరికొత్త కార్యక్రమానికి హరీష్ స్వయంగా శ్రీకారం చుట్టనున్నారు. ప్రత్యేక తరగతులతో పాఠశాల లో చదువుతే.. ఇంట్లో ఉండి చదివేల వారి మేధస్సు ఇంక పదును పడేలా " డీజిటల్ స్టడీ " అనే వినూత్న కార్యక్రమానికి గత రెండు సంవత్సరాల క్రితం శ్రీకారం చుట్టారు . త్వరలో నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ పాఠశాల లో చదివే 2500 మంది విద్యార్థుల కు అందజేయనున్నారు. సిద్దిపేట జిల్లా పదవ తరగతి ఫలితాల్లో గత ఐదు సంవత్సారాలుగా రాష్ట్రంలో నే అగ్రస్థానం లో నిలిచింది అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం సిద్దిపేట నియోజకవర్గం అగ్రస్థానం లో నిలిచేల గత నెల నుండే మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు విద్యాశాఖ అధికారులకు ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేసారు. విద్యార్థుల తల్లీ తండ్రులకు నేరుగా ఉత్తరం వ్రాయడం తో పాటు వారి ని ఇంటి వద్ద చదివించెల తల్లి తండ్రుల్లో మరియు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపేల కాన్ఫరెన్స్ కూడా నిర్వహించారు. " కెసిఆర్ డిజిటల్ కంటెంట్.. టి హెచ్ అర్ గిఫ్ట్ "..- డిజిటల్ కంటెంట్ గత రెండు సంవత్సరాల మెరుగైన ఫలితాలు ఇచ్చిన నేపథ్యంలో ఈ సంవత్సరం కూడా డిజిటల్ కేంటెంట్ ఇచ్చి వారు స్కూల్ నుండి వెళ్ళాక ఇంట్లో కూడా అర్థం కానీ పాఠాలు చదివేల హరీష్ రావు ఈ కార్యక్రమం చేపట్టారు. గత రెండు సంవత్సరాలనుండి ఈ కార్యక్రమం చేపడుతున్నారు.. కెసిఅర్ డిజిటల్ కేంటెంట్... టి హెచ్ అర్ గిఫ్ట్ తో... పది విద్యార్థుల కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అడ్వాన్స్ గిఫ్ట్ ఇస్తున్నారు.ఇప్పటికే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.. కొద్దీ రోజుల్లోనే అల్పాహారం ప్రారంభం కానుంది. అదే పంథాలో వారిలో మరింత మేధస్సు పదును పెట్టాలి పదవ తరగతి వారి భవితకు ఎంతో పునాది అని ఆ దిశగా పై చదవులకు ఈ పదవ తరగతి స్ఫూర్తి కావాలని వారు పాఠశాల లోనే కాదు ఇంటి వద్ద కూడా చదువు కొనే ఒక కొత్త కార్యక్రమానికి మంత్రి శ్రీకారం చుట్టి విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం నింపారు.

# ఇటుక బట్టీలకు అనుమతులు లేకుంటే కఠిన చర్యలు.

-సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాలేంపాటి.



మిర్యాలగూడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : రెవెన్యూ డివిజన్ పరిధిలో ఇటుక బట్టిల నిర్వాహకులు అన్ని రకాల అనుమతులు తీసుకోకుంటే కఠిన చర్యలు చేపడతామని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాలేం పాటి హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం సబ్ కలెక్టర్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నేటి ఉదయం తనకు ఫోన్ ద్వారా ఇటుక బటీలు పనిచేసే కార్మికులు పంపిన సందేశంలో ఒరిస్సా రాష్ట్రం చెందిన తాము గూడూరు గ్రామ సమీపంలో ఉన్న ఇటుక బట్టీలో తాము పని చేస్తున్నామని, తమకు ఎలాంటి కనీస సదుపాయాలు ఏర్పాటు చేయకుండా వివిధ రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, చేసిన ఫిర్యాదు మీదట డి.ఎస్.పి, రెవెన్యూ అధికారులు, రూరల్ పోలీసులు కార్మిక శాఖ అధికారులతో కలిసి గూడూరు లో ఉన్న తిరుమల బ్రిక్స్ ఇండస్ట్రీస్ ను తనిఖీ చేయగా వారు ముందు జాగ్రత్తగా అక్కడ పనిచేసే కార్మికులను దాచిపెట్టారని, ఆ విషయాన్ని పోలీసులు శోధించి ఒక గదిలో బంధించబడి ఉన్న 12 మంది కార్మికులు నలుగురు బాల కార్మికులు మొత్తం 16 మంది కార్మికులను గుర్తించి వారి ఫిర్యాదు ప్రకారం వారి సమస్యలను అడిగి తెలుసుకునగా ఎలాంటి సదుపాయాలు లేకుండా తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారని, ఈ విషయమై ఇటుక బట్టిలో పరిశీలించగా ఎలాంటి అనుమతులు లేవని, కార్మికులకు కల్పించాల్సిన మాలిక సదుపాయాలు కూడా లేవని, కార్మికశాఖ నిబంధనల ప్రకారం ఇటుక బట్టీల ప్రాంతంలో ఒక పాఠశాలను ఏర్పాటు చేయాలని కానీ ఎలాంటి సదుపాయాలు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టి యజమానులపై చట్టపరమైన చర్యలు చేపడతామని వివరిస్తూ ఇక మీదట ఈ ప్రాంతంలో ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ విషయమై సోమవారం 27వ తేదీ డివిజన్ పరిధిలోని ఇటుక బట్టిల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేసి అన్ని నిబంధనలు కచ్చితంగా అమలు చేసేలా వివరిస్తామన్నారు. అయన వెంట తాసిల్దార్ హరిబాబు ఉన్నారు.

## ప్రజాసేవలో వార్డ్ ప్రజల సహకారం మరువలేనిది



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24: ఐదేళ్లుగా వార్డుకు కౌన్సిలర్ గా ప్రజలకు చేసిన సేవలో వార్డు కు చెందిన మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య, ఇతర సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదని మీ సేవలను గౌరవించుకోవాల్సిన బాధ్యత నాదే అంటూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 23వ వార్డుకు చెందిన మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆర్పీలు ఇతర సిబ్బందిని ఆ వార్డు కౌన్సిలర్ వల్దాస్ సౌమ్యాజాని శుక్రవారం పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రాజీవ్ నగర్ బతుకమ్మ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తనతో కలసి ఐదేళ్ల పని చేసిన సిబ్బందిని సన్మానించి బట్టలు పంపిణీ చేసి వారితో కలసి మధ్యాహ్న భోజనం చేసి మాట్లాడారు. నాకు ఓటు వేసి గెలిపించిన వార్డు ప్రజలందరికి ఐదేళ్ళు అందుబాటులో ఉండి పని చేశానని నాకు మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య ఇతర సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సహకరించారన్నారు. మురికి కాలువల్లో నీరు నిలిచినా, చెత్త పేరుకుపోయినా, నల్లాలు, వీధిలైట్లు రాకున్నా ఇతర ఏ సమస్య అయినా ప్రజలు నాకు చెబితే తాను ఫోన్ చేసి చెప్పిన వెంటనే సిబ్బంది స్పందించి పని చేశారని వారి సేవలను కొనియాడారు. నేను ప్రజా సేవ చేసేందుకే కౌన్సిలర్ గా పోటీ పడి గెలిచి ఐదేళ్ళు వార్డు ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా కంటికి రెప్పలా కాచుకున్నానని అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సహకారంతో వార్డులో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేశానని గుర్తు చేశారు. కౌన్సిలర్ గా నా పదవి ముగిసినా ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. తన ఈ ఐదేళ్ళ పదవికాలంలో సహకరించిన అధికారులకు, సిబ్బందికి, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, వార్డు యువతకు, వార్డు ప్రజలకు చిన్న పెద్దలకు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తుందని 48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్న వివిధ సంక్షేమ పథకాల అర్హుల జాబితాను ఎంపిక చేసేందుకు గాను శుక్రవారం 48వ వార్డులో ఏర్పాటు చేసిన వార్డు సమావేశంలో అయన మాట్లాడారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రజా పాలనలో ఎవరు ఏ పథకానికి దరఖాస్తు చేసుకున్నారో వారి పేర్లను మాత్రమే వార్డు సభల్లో అధికారులు ప్రకటిస్తున్నారని తెలిపారు. అధికారులు చదివి వినిపించిన జాబితాలో పేర్లు లేని వారు ఏ సంక్షేమ పథకాలకు అర్హులవుతారో గుర్తించి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ప్రజలు ఎవరు అందోళన పడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రాపర్తి%బ% నాగరాజు, బొమ్మిడి అశోక్, షేక్ మీరా, అర్పి మంత్రాల పద్మ, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ఇద్దరికీ జైలు శిక్ష

హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : రోజున సిద్దిపేట జిల్లా కోహెడ మండలం పరివేద గ్రామంలోని పెద్దమ్మ గుడిలో గుర్తుతెలియని దొంగలు తాళం పగలగొట్టి బంగారు పుస్తెలు వెండి వస్తువులు హుండీ డబ్బులు దొంగలించుకునిపోయినారని స్థానికులు పొన్నం అంజయ్య కోహెడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. గత సంవత్సరం 08 మార్చ్ 2024 కేసు పరిశోధనలో భాగంగా 1,బోదాసు యాదగిరి తండ్రి రాములు, వయస్సు 35 సంవత్సరాలు, గ్రామం బస్వాపూర్, మండలం కోహెడ. 2,అలెపు శేఖర్ తండ్రి బొందయ్య, వయస్సు 19 సంవత్సరాలు, గ్రామం దూల్మిట్ట, మండలం మద్దూర్ గా గుర్తించి నేరస్తులు ఇద్దరిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించారు.తదుపరి పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేయడం జరిగింది. హుస్నాబాద్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ కృష్ణ తేజ, ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత ఇద్దరి నేరస్తులపై నేరం రుజువైనందున ఇద్దరికీ కలిసి 6 నెలల జైలు శిక్ష విధించడం జరిగింది.నేరస్తునికి జైలు శిక్ష పడడానికి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగరాజు, కోహెడ ఎస్ఐ అభిలాష్, కోర్ట్ కానిస్టేబుల్ సంజీవ్, కీలక పాత్ర వహించినందున అధికారులను సిబ్బందిని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, హుస్నాబాద్ ఎసిపి సతీష్, లు అభినందించారు

పానగల్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పానగల్ లోని 2వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, స్థానిక వార్డు కౌన్సిలర్ బుర్రి రజిత యాదయ్యతో కలిసి ఎస్సీ కాలనీ స్మశాన గదుల నిర్మాణ పనులకు, మైనార్టీ స్మశాన వాటిక నుంచి డ్రైనేజీ నీళ్లు తొలగించు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పానగల్ లో ప్రతి వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, కాలనీలలో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులన్నింటిని పూర్తి చేయించి పానగల్ ప్రాంతాన్ని మరింత శాసశ్యామలం చేస్తానని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్లగొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఇప్పటికే కోట్లాది రూపాయలతో పట్టణంలోని 16 వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని, పానగల్ లోని కాలనీలలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు బొజ్జ శంకర్, గణేష్,ఇబ్రహీం,గడిగే హిమబిందు శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్ రెడ్డి వెంకట్ రెడ్డి, తక్కెళ్ళ జంగయ్య, బుర్రి కృష్ణ శేఖర్, కొప్పు సత్తయ్య, గుండగోని యాదయ్య,అశోక్, అలెక్స్, హర్ష,జానీ,సురేష్, వసీం, మజీద్,తహేర్, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈని మేంగర్తి సుధాకర్ అధ్వర్యంలో వివిధ పార్టీ నాయకులు నిలదీశారు. ఈ సందర్భంగా లక్ష్మాపూర్ గ్రామస్తులు మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం నడుస్తుందా..లేక అధికారులు పాలనా నడుస్తుందా అని వారు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి కుటుంభానికి 200 యునిట్లవరకు ఉచిత విద్యుత్ ఇస్తున్న సంగతి తెలిసిందే.. కానీ అధికారులకు తెలువదేవెూ మరి.. మహిళలు అని చూడకుండా అసభ్యంగా మాట్లాడారని, బిల్లుల కోసం వచ్చిన వారు నోటీసు ఇవ్వకుండా ఇష్ట వచ్చినట్టు ప్రవర్తిస్తూ విద్యుత్ మీటర్లు ధ్వంసం చేసిన ఏ ఈ పై అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఈ తిరుపతిరెడ్డి తో వాగ్వాదానికి దిగారు. భర్తలు లేని సమయంలో వచ్చి అడవారిపై దౌర్జన్యం చేయడం ఏంటి అని అగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన కాసుల ఎల్లయ్య ఇంటికి వెళ్లి ఇంట్లో ఎవరూ లేరని అయన భార్య చెప్పినప్పటికీ దౌర్జన్యంగా ఇంటి వద్దకు విద్యుత్ మీటర్ను అక్కడే వున్నా గొడ్డలి కామతో పగులగొట్టినట్టి ఇంట్లోకి వచ్చే కరెంటు వైర్ ను తొలగించి పోవడం ఏంటని ప్రశ్నించారు. ఏఈ తిరుపతిరెడ్డి గ్రామస్తులకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో క్షమాపణ చేస్తామని భీష్మిచుకు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఏఈ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మేము బిల్లులు చెల్లించాలనే అన్నం కానీ ఎక్కడ దౌర్జన్యం చేయలేదని, గ్రామంలో సుమారు 40 సంవత్సరల క్రితం బిగించిన విద్యుత్ మీటర్లు వాటి పనితనాన్ని చెక్ చేస్తుంటే విటర్కు వున్నా కవరు వుదివచ్చిందని తెలిపి కట్ చేసిన ఇండ్లకు తిరిగి కలెక్షన్ ఇప్పించారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు ప్యాసింజర్లు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని మద్యం తాగి వాహనాలు నడపవద్దని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, వాహనాలకు సంబంధించి సరియైన పత్రాలు తమ వెంట ఉంచుకోవాలని వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కే. శ్వేత, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహావిష్కరణ చేసిన మంత్రి



హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : హుస్నాబాద్ పట్టణంలో గాంధీ చౌరస్తాలో శుక్రవారం గాంధీ విగ్రహావిష్కరణ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి జాతిపిత గా గౌరవింపబడుతున్న మహాత్మా గాంధీ గారిగహావిష్కరణ చేసుకోవడం చాల అనందంగా వుందని, గతంలో బొప్ప రాజు గారు 1959 లో ఈ ప్రాంతంలో గాంధీ విగ్రహాన్ని అవిష్కరించారని, హుస్నాబాద్ పట్టణంలో మారుతున్న అవసరాలకు అనుగుణంగా మున్సిపాలిటీ సహకారంతో గాంధీ జంక్షన్ సుందరీకరణ చేయడం జరిగిందని, ఈ చౌరస్తాలో గాంధీ విగ్రహాన్ని చూడగానే అయన స్ఫూర్తి పొందాలని వారు అన్నారు. కొత్తపల్లి హుస్నాబాద్ నాలుగు లైన్ల రోడ్డు ఇక్కడ వరకు వస్తే 200 ఇండ్లు పోతున్నాయి, ప్రజల విజ్ఞప్తి మేరకు దాన్ని హాస్పిటల్ వరకు మాత్రమే చేస్తున్నామని, వచ్చే సంవత్సరం జనవరి 26 లోపు హుస్నాబాద్ పట్టణానికి మంచి రింగురోడ్డు ఏర్పాటు చేస్తామని, విద్యా, వైద్యం ,వ్యవసాయం, ఉపాధి అవకాశాలు ఇక్కడ మరింత మెరుగు పరుస్తాం.. చౌటపల్లి ప్రాంతంలో పారిశ్రామిక కారీడార్ ఏర్పాటు కాబోతుంది.. హుస్నాబాద్ అభివృద్ధికి సంబంధించి కాగితం పోగానే రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు తమ్ముడి లాగా భావించి సహకరిస్తున్నారు..కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు, రైతులకు రైతు భరోసా భూమిలేని ఉపాధి కూలీలకు ఇందిరమ్మ అత్మీయ భరోసా ఇస్తూ, అసంపూర్తిగా ఉన్న డబ్బులు బెడ్ రూమ్ లోకి నిధులు కేటాయించి పూర్తి చేస్తున్నమని, హుస్నాబాద్ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్త అని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న హుస్నాబాద్ మున్సిపల్ పాలకవర్గం, అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతియ బాలికా దినోత్సవం



మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యూ ఏసీ , ఎన్ఎస్ఎస్, మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సిహెచ్ పరిషయ్య మాట్లాడుతూ సమాజంలో బాలికల పట్ల చూపుతున్న వివక్షతను పారద్రోలడానికి వారికి బాలురతో సమానమైన అవకాశాలు కల్పించడానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెట్టాయని అందులో భాగంగానే భేటీ బచావో బేటి పడావో లాంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవం ప్రతి ఏటా జరుపుకుంటున్నామని తెలియజేశారు. మహిళా సాధికారత విభాగం బాధ్యులు మానస మాట్లాడుతూ అవకాశాలు ఇస్తే ఆడవాళ్లు కూడా ఆకాశమే హద్దుగా ఎదుగుతారని ప్రతి మహిళలో అంతటి శక్తి ఉందని వారిని తక్కువగా చూడవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూయేసి కోఆర్డినేటర్ కృష్ణ, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందము, రజిత, శ్వేత బిందు, సహజ బోధనేతర సిబ్బంది శ్రీనివాస్, సుధాకర్, దుర్గరాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల నేతన్నలకు బంపర్ ఆఫర్



కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : వస్త్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సిరిసిల్ల నేతన్నకు రాష్ట్ర ప్రభుత్వం చేయుతనిచ్చింది. త్వరలో మహిళా గ్రూపులకు అందజేసే చీరల అర్డర్స్ సిరిసిల్ల నేతన్నకు సర్కార్ ఇచ్చింది. సాంచల చప్పుడుతో నేతన్నలు బిజీగా మారుతున్నారుసిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి నేతన్న బతుకు పై భరోసా కల్పించే చర్యలు ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అందించే యూనిఫామ్ చీరల అర్డర్స్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అందజేశారు.ఇందిరా క్రాంతి మహిళా శక్తి చీరల పథకంలో భాగంగా ఒకే రంగు చీరల అర్డర్స్ 4.24 కోట్ల మీటర్లు అందజేసింది. ఈ చీరలను ఈ ఏప్రిల్ 30 వ తేదీలోగా సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 కోట్లతో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేసిందని టెస్కో జీఎం అశోక్ రావు తెలిపారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మార్కెట్ తో పోటీపడి స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారుప్రభుత్వ, ప్రైవేట్ అర్డర్స్ తయారు చేసేలా యంత్రాలు ఆధునీకరించాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన రూ. 500 కోట్ల బకాయిలు విడుదల చేసిందని తెలిపారు. ఆధునిక, నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసేలా సిద్ధం కావాలని పేర్కొన్నారు. ఇప్పటికే స్కూల్ యూనిఫాం మరమగ్గాల సంఘాలకు 65.67 లక్షల మీటర్లు అర్డర్స్ ఇచ్చామని వెల్లడించారుఅర్డర్స్ అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ సెక్రటరీకి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అర్డర్స్ కాఫీ అందుకునే కార్యక్రమంలో హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ సాగర్, టెస్కో ఏడీ సందీప్ జోషి తదితరులు పాల్గొన్నారుబతుకమ్మ చీరలు రద్దుతో నేత కార్మికులు అర్థిక ఇబ్బందుల పాలయ్యారు. నేసిన గుడ్డకు గిరాకీ లేక, చేతినిండా పని దొరక్క నేత కార్మికులు అర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏడాది కాలంలో 30 మందికి పైగా ఆత్మహత్య చేసుకున్నారు. సంక్రాంతి కి రెండు నెలల ముందు తమిళనాడు ప్రభుత్వం పొంగల్ చీరల అర్డర్ తో నేత కార్మికులకు కాస్త ఊరట లభించింది. ప్రస్తుతం మహిళా గ్రూపులకు పంపిణీ చేసే చీరల అర్డర్ రావడంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అర్డర్లు అన్ని సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకే ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పోచంపల్లి చీర.. రెండు డిజైన్లు: ప్రపంచవ్యాప్తంగా మగువలు మెచ్చే పట్టు చీరలకు ప్రసిద్ధి పోచంపల్లి. చేనేత కార్మికుల నైపుణ్యానికి ప్రతీక ఇక్కడి ఈ చీరలు. సృజనాత్మకత, నూతన డిజైన్లతో వస్త్రాల తయారీ ఇక్కడి చేనేత కార్మికుల అద్భుత కళారూపానికి నిదర్శనం. రెండు వైపులా వేర్వేరు డిజైన్లు, వేర్వేరు రంగులు కలిగిన ఇక్కత్‌పట్టు చీరను నేసి తెలంగాణ చేనేత ఘనతను ఓ కళాకారుడు ఔరా అనిపించాడు.ఇక్కడి చేనేత కార్మికుల అద్భుత కళారూపాలు ఖండాంతర ఖ్యాతిని సాధించాయి. ఈ ప్రాంతంలోని నేతన్నలు ఎన్నో చేనేత పురస్కారాలను అందుకున్నారు. తాజాగా ఓ యువ చేనేత కళాకారుడు రెండు వైపులా వేర్వేరు డిజైన్లు, వేర్వేరు రంగులు కలిగిన ఇక్కత్‌పట్టు చీరను సృష్టించాడు. యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లికి చెందిన సాయిని భరత్ అనే యువ చేనేత కళాకారుడు అద్భుత కళ రూపాలను రూపొందిస్తున్నాడు. ఎంటెక్ చేసిన సాయిని భరత్ కు చేనేత పై ఎంతో మక్కువ. అంది వస్తున్న టెక్నాలజీ సహాయంతో చేనేత రంగంలో అద్భుతాలు సృష్టించాలని ప్రయత్నించాడు. ఇందులో భాగంగానే కొన్నేళ్ల క్రితం భరత్ మొదటి సారిగా రెండు వేర్వేరు రంగులు, డిజైన్లు కలిగిన ఇక్కత్ దుపట్టాను మగ్గంపై తయారు చేశారు. ఎంతో కళాత్మకంగా దుపట్టాను రూపొందించి నందుకు గాను 2018లో కేంద్ర ప్రభుత్వం నుంచి నేషనల్ మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు. అదే స్ఫూర్తితో ఇక్కత్ కీర్తిని ఖండాంతరం చేయాలని రెండున్నర ఏళ్లు కష్టపడి, ఎంతో సృజనాత్మకంగా అలోచించి ఒక చీరకు వేర్వేరు డిజైన్లు, రంగులు వచ్చేలా అభివృద్ధి చేశారు.అనంతరం

## పేద ప్రజలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : పేద ప్రజలకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అండగా నిలుస్తున్నారు. అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు భరోసా కల్పిస్తున్నారు.మంథని పట్టణానికి చెందిన చింతపట్ల బుచ్చయ్య గుండె వైద్య చికిత్సకు సంబంధించి నిమ్స్ అసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 3 లక్షల 25 వేల ఎల్ఓసి మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అస్పత్రి సహాయకులు శుక్రవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసి పత్రాలను అందజేశారు. 3 లక్షల 25వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు బుచ్చయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామ కార్యదర్శి కారోబార్లపై చర్యలు తీసుకోవాలి



మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలకు పాల్పడ్డ గ్రామ కార్యదర్శి జైపాల్, కారోబార్ చందా రాజయ్యలపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ఎస్సీ మాల కులస్తులు ఆర్డీవో,మంథని ఎంపీడీవో కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ పథకాల కోసం సర్వే చేస్తున్నప్పుడు అనర్హులకు లబ్ధి చేకూరే లాగా ఫోటోలు తీశారని అన్నారు. అదేవిధంగా గ్రామంలో లేని వాళ్లకు సొంత బిల్డింగ్లు ఉన్నవారికి ప్రభుత్వ ఉ ద్యోగులకు మృతి చెందిన వారికి వేరే రాష్ట్రంలో ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. రేషన్ కార్డులు ఎంపిక విషయంలో సైతం ఇదేవిధంగా అక్రమాలకు తెరలేపారని వివరించారు. వెంటనే సూర్య పల్లి గ్రామంలో రి సర్వే చేపించి అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందేలాగా చర్యలు తీసుకోవడంతో పాటు అనర్హులకు లబ్ధి చేకూరేలాగా వ్యవహరించిన గ్రామ కార్యదర్శి కారోబార్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అర్ల వెంకన్న ,జంజర్ల రాజు ,జంజర్ల గట్టయ్య ,అర్ల లింగయ్య ,జంజర్ల మల్లేష్ ,జంజర్ల వెంకన్న ,జంజర్ల చిన్న మల్లయ్య ,అర్ల కార్తీక్, సతీష్ ,జంజర్ల శంకర్ లతోపాటు పలువురు ఉన్నారు.

## ఉన్నత విద్యకు ప్రభుత్వ కళాశాలలు



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : ప్రస్తుత విద్యా సంవత్సరంలో పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రవేశాల క్యాలెండర్ ని ఎమ్మెల్యే విజయ రమణా రావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ నరసయ్య కళాశాలకు సంబంధించిన అధ్యాపక బృందంతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ కళాశాల అడ్మిషన్లు పెంపు ప్రక్రియలో తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందించబడుతుందని కావున ఇంటర్మీడియట్ పూర్తయిన తర్వాత విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్ పొంది చేరాలని కోరారు. ప్రిన్సిపల్ డాక్టర్ లక్మి నర్సయ్య మాట్లాడుతూ తమ కళాశాలలో చదువు కోవడానికి అన్ని రకాల అనువైన వాతావరణం ఉందని, అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని తెలిపారు. కళాశాలలో చదువుకోవడానికి విశాలమైన తరగతి గదులు, అటస్థలం, గ్రంథాలయం, ల్యాబులు ఉన్నాయన్నారు. విద్య నైపుణ్యాలను పెంచడానికి టీఎస్ కేసి , కళాశాలలో ఎన్ ఎస్ ఎస్, ఎన్ సీసీ , బాలికల కోసం హాస్టల్ సౌకర్యం ఉందన్నారు. కళాశాలలో చేరిన తర్వాత విద్యార్థుల భవిష్యత్తు కోసం తగిన ప్రణాళికలు రూపొందించుతామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రిన్సిపల్, అధ్యాపక బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీష్ కుమార్.. బీజేపీకి గట్టి షాక్ ఇచ్చారు. ముఖ్యంగా సంవత్సర కాలంగా జాతి వైరాలతో నిత్యం దాడులు జరుగుతున్న మణిపూర్ రాష్ట్రంలో బేజీపీ నేతృత్వంలోని బిరేన్ సింగ్ ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రస్తుతం ఆ రాష్ట్రంలో తమకున్న ఒకే ఒక ఎమ్మెల్యే ఎండీ అబ్దుల్ నాసిర్ ప్రతిపక్షంలో ఉంటారని వివరించారు. అయితే ఈ విషయాన్ని నేరుగా మణిపూర్ ముఖ్యమంత్రి క్షేత్రమయుం బిరేన్ సింగ్ ప్రకటించారు. అధికారిక లేఖను కూడా విడుదల చేశారు. ఆ పూర్తి వివరాల గురించి మనం ఇప్పుడు కీలక పక్షమైన నితీష్ పార్టీ.. బీజేపీకి కటీఫ్ చెప్పడంతో అంతా షాక్ అవుతున్నారు. మణిపూర్ సీఎం నేతృత్వంలోని బీజేపీకి మద్దతు ఉపసంహరించుకోవడం వెనుక కారణం ఏంటనేది కూడా ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వెల్లడించలేరు. దీంతో అసలు సీఎం నితీష్ అలా ఎందుకు చేశారంటూ ప్రజలంతా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మణిపూర్‌లో ఏడాది కాలంగా జాతుల మధ్య వైరం కొనసాగుతూ.. రాష్ట్రం అంతా అల్లకల్లోలంగా మారింది. అయితే అటు కేంద్రంతో పాటు రాష్ట్రంలోనూ బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా శాంతి, భద్రతలను కాపాడలేకపోయింది.

# గెలిచినా హవా వాళ్లదేనా

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : ఆంధ్రప్రదేశ్ లో గత ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించింది. జనసేన వంద శాతం స్ట్రయిక్ రేట్ ను సాధించింది. 21 అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ ఆరు స్థానాల్లోనే గెలిచింది. మిగిలిన అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలిచారు. తెలుగుదేశం పార్టీ గెలిచిన స్థానాలతో పాటు వైసీపీ, బీజేపీ ఓటమి పాలయిన శాసనసభ నియోజకవర్గాల్లో సహజంగా టీడీపీ ఇన్ ఛార్జులదే పై చేయి అయింది. ఎందుకంటే టీడీపీ యాభై వసంతాలు నిండిన పార్టీ. దానికి అన్ని నియోజకవర్గాల్లో బలమైన నేతలతో పాటు క్యాడర్ కూడా ఉంది. జనసేన ఆవిర్భవించి పదేళ్లయినా అది క్షేత్ర స్థాయిలో బలోపేతం కాలేదు.జనసేనకు సామాజికవర్గం, అభిమానులు మాత్రమే ఓటు బ్యాంకు. అంతే తప్ప అన్ని నియోజకవర్గాల్లో బలమైన నేతలు లేరు. దాదాపు వందకు పైగా నియోజకవర్గాల్లో జనసేన నేతలను వెతుక్కోవాల్సిన పరిస్థితి నేటికీ ఉంది. అయితే కూటమిగా మూడు పార్టీలు కలసి పోటీ చేయడం, జగన్ ను ఓడించడానికి అందరూ కలసి సమిష్టిగా ఒకరినొకరు సహకరించుకోవడంతో ఇంతటి అద్భుతమైన విజయం సాధించిందన్న అంశంలో ఎవరికీ వేరే ఆలోచన లేదు. అయితే ఆ నియోజకవర్గాల్లో క్యాడర్ మాత్రం ఇప్పుడు ఇబ్బందులు పడుతుంది. టీడీపీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో మిత్రపక్షమైన జనసేన నేతలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు చాలా చోట్ల నుంచి వినిపిస్తున్నాయి. ంశ్రీబనీ ఖీవజీట – మూడో రోజు చంద్రబాబు దావోస్ లో పర్యటన టీడీపీ ఎమ్మెల్యేలు తప్పు కాకున్నా... అది టీడీపీ ఎమ్మెల్యేల తప్పు కాదు. ఎవరైనా తమ పార్టీ నేతలకు, తమ పార్టీకి చెందిన వారికే ఎందులోనైనా ప్రాధాన్యత ఇవ్వాలని చూస్తారు. ఇతర పార్టీల నేతలకు వారు మిత్రపక్షమైనా ప్రయోజనాలు చేకూరిస్తే భవిష్యత్ లో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. అందుకే టీడీపీ ఎమ్మెల్యేల వైఖరిని కూడా తప్పుపట్టడానికి లేదు. వాళ్ల తమ వారికే న్యాయం చేయాలనుకుంటారు. పదవుల్లోనైనా, కాంట్రాక్టు పనులనైనా వారికే అప్పగించేందుకు సిద్ధమవుతారు. ఇది జనసేన స్థానిక నేతలకు మింగుడు పడటం లేదు. తూర్పు గోదావరి జిల్లాలోనే ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయి. దీంతో జనసేన స్థానిక నాయకులు తమకు న్యాయం చేయడం లేదని అధినాయకత్వానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదుజాగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో తనకు ప్రాధాన్యత ఇవ్వలేదంటూ జనసేన నేత సంతోష్ ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన ఇందుకు ఉదాహరణ. ప్రస్తుతం విజయవాడలో చికిత్స పొందుతున్నారు. జనసేన ప్రాధాన్యత ను తగ్గిస్తున్నారంటూ ఎంఎల్ఏ ముందు ఆత్మహత్య యత్నం చేసిన జనసేన నాయకుడు సంతోష్పరిస్థితి విషమంగా ఉండటంతో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి కొనసాగిస్తున్నారు. టిడిపి నాయకుల దురుసు వైఖరిని ప్రశ్నించిన పట్టించుకోకపోవడంతోనే ఆత్మహత్య యత్నానికి సంతోష్ పాల్పడ్డారని స్థానిక జనసేన నేతలు తెలిపారు. ఇలా అనేక నియోజకవర్గాల్లో పరిస్థితులు ఉన్నప్పటికీ పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదన్న వార్తలు అనేకం వస్తున్నాయి. అందుకే పవన్ ఫీల్డ్ లెవెల్ లో ఫోకస్ చేయకపోతే ఉన్న పార్టీ క్యాడర్ చేజారి పోయే పరిస్థితులు నెలకొన్నాయి



ముంబై, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : భారత క్రికెట్ దిగ్గజం వీరేంద్ర సెహ్వాగ్, ఆయన భార్య అర్తి అహ్లావత్ 20 ఏళ్ల వివాహ బంధం తర్వాత విడిపోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2004లో వివాహం చేసుకున్న ఈ జంట ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో వారు త్వరలో విడాకులు తీసుకోబోతున్నట్లు ఊహాగానాలు చెలరేగాయి. సెహ్వాగ్, అర్తి చాలా నెలలుగా విడిగా నివసిస్తున్నారని, విడాకులు తీసుకోబోతున్నారని సమాచారం. దూకుడు బ్యాటింగ్ శైలికి పేరుగాంచిన వీరేంద్ర, అర్తి దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ దంపతులకు 2007లో ఆర్యవీర్, 2010లో వేదాంత్ జన్మించారు. 20 ఏళ్లుగా అన్యోన్యంగా కలిసి ఉన్న సెహ్వాగ్ అర్తి ఇటీవల పలు పరిణామాలతో వారి మధ్య దూరం పెరిగినట్లు టాక్. దీపావళి వేడుకల సందర్భంగా వీరేంద్ర తన కుమారులు, తన తల్లితో కలిసి దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. అయితే, ఆ పోస్ట్‌లో భార్య అర్తి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. అలాగే, ఆమె పోస్ట్‌లో భార్య అర్తి ఫోటోలను షేర్ చేయలేదు అర్తి అహ్లావత్ ఎక్కువగా సోషల్ మీడియాకు దూరంగా ఉంటారు. పెద్దగా ప్రజల అటెన్షన్ కోరుకోరు. డిసెంబర్ 16, 1980న జన్మించిన అర్తి అహ్లావత్ లేడీ ఇర్విన్ సెకండరీ స్కూల్, భారతీయ విద్యా భవన్‌లో చదువుకున్నారు. ఆ తర్వాత ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని మైత్రేయి కళాశాలలో కంప్యూటర్ సైన్స్‌లో డిప్లొమా పూర్తి చేశారు.ఈ జంట ప్రేమకథ 2000 సంవత్సరం ప్రారంభంలో మొదలైంది. 2004లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ నివాసంలో సెహ్వాగ్, అర్తి వివాహం ఘనంగా జరిగింది. 20 సంవత్సరాలుగా, వీరు అన్యోన్యమైన జంటగా కనిపించారు. వీరేంద్ర క్రికెట్ కమిట్‌మెంట్‌లు, వారి కుటుంబ జీవితాన్ని సమతుల్యం చేసుకున్నారు. అయితే, వారి సంబంధం కొంతకాలంగా ఇబ్బందుల్లో ఉందని, దీనివల్ల విడిపోవాలని నిర్ణయించుకున్నారని సమాచారం. వీరేంద్ర 2015లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి నేషనల్ యాంటీ-డోపింగ్ ఏజెన్సీకి చెందిన యాంటీ-డోపింగ్ అప్పీల్ ప్యానెల్ సభ్యుడిగా వంటి వివిధ పాత్రలలో పనిచేస్తున్నారు. ఎక్కువగా ప్రైవేట్‌గా ఉన్న సెహ్వాగ్ వ్యక్తిగత జీవితం ఇప్పుడు ఈ పరిణామాల నేపథ్యంలో హాట్ టాపిక్‌గా మారింది. కాగా, వీరేంద్ర, అర్తి ఇద్దరూ అధికారిక ప్రకటన చేయనప్పటికీ వారు విడిపోవడానికి సంకేతాలు మరింత స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# జామ్‌నగర్‌లో అతిపెద్ద డేటా సెటర్ ?

## రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ యోచన



ముంబై, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : దావోస్ సదస్సులో పలు దిగ్గజ కంపెనీలో భారత్‌లో డేటా సెంటర్‌ల ఏర్పాటుకు ఒప్పందాలు చేసుకున్నాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద డేటా సంటర్లకు ఒప్పందాలు జరిగాయి. ఇదే సమయంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను భారత్‌లో నిర్మించాలని చూస్తున్నారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో దీన్ని ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే ఇదో పెద్ద విప్లవాత్మక అడుగుగా భావించాలి. దీని కోసం ఎన్విడియా నుంచి అధునాతన ఏఐ చిప్‌లను కొనుగోలు చేయనుంది. ఈ డేటా సెంటర్ మూడు గిగావాట్స్ సామర్థ్యంతో ఏర్పాటు కావచ్చని అంచనాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా టెక్ దిగ్గజ సంస్థలైన మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్.. ఏఐ సేవల కోసం డేటా సెంటర్ సామర్థ్యాలను విస్తరించాలని చూస్తున్నాయి. దీని కోసం భారీగా ఖర్చు చేస్తున్నాయి. తాజాగా ఓపెన్ ఏఐ, సాఫ్ట్ బ్యాంక్, ఒరాకిల్ సంయుక్తంగా ఓ భారీ కృత్రిమ మేధ ప్రాజెక్టుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. స్టార్‌గేట్ ప్రాజెక్ట్ కోసం 500 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టే ప్రణాళికలను కూడా ప్రకటించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని అంబానీ చూస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీని నిర్మాణ పనులు అనుకొన్నట్లే ముందుకు సాగితే ప్రస్తుతం ఈ విభాగంలో భారత్ సామర్థ్యాలు పెరుగుతాయి. దేశంలో మొత్తం సామర్థ్యం గిగావాట్ కంటే తక్కువే ఉంది. కొత్త ప్రాజెక్ట్‌తో ఇది మూడింతలు పెరగవచ్చు. ఇది దేశానికి ప్రధాన మైలురాయిగా మారుతుంది. భారత్‌లో కృత్రిమ మేధ కంప్యూటింగ్ మౌలిక వసతులతో పాటు ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్విడియా గతేడాది అక్టోబర్‌లో చర్చలు జరిపాయి. ఇందుకోసం భారీ స్థాయిలో పెట్టుబడులు పెడతామని స్పష్టం చేశాయి. భారత్‌లో ప్రతిఒక్కరికీ ఏఐని అందుబాటులోకి తీసుకురావడమే తన లక్ష్యమని అంబానీ నాడు తెలిపారు. ఇప్పటికే రిలయన్స్ చమురు శుద్ధి, పెట్రోకెమికల్ కార్యకలాపాలకు వేదికగా ఉన్న జామ్‌నగర్ తాజాగా పునరుత్పాదక ఇంధనం, ఏఐ రంగంలో కీలక పాత్ర పోషించనుంది.

# టీడీపీ గూటికి మోహన్ బాబు



తిరుపతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : చిత్తూరు జిల్లా రాజకీయాల్లో ఇప్పుడు మోహన్‌బాబు విద్యాసంస్థల ముందు వెలిసిన ఫ్లెక్సీలు హాట్ టాపిక్‌గా మారాయి. ఎంబీయూ ముందు తాజాగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఫ్లెక్సీలు సినిమా సెట్టింగులని తలపిస్తున్నాయి. గతంలో అక్కడ అభిమానులు ఏర్పాటు చేసిన బాలకృష్ణ ఫ్లెక్సీలను ఎంబీయూ సిబ్బంది తొలగించారు. ఇప్పుడు పాతమిత్రుడితో మోహన్‌బాబు దిగిన ఫొటోలతో పెద్దపెద్ద ఫ్లెక్సీలు అక్కడ ప్రత్యక్షమవ్వడం చర్చనీయాంశంగా మారిందిమంచు మోహన్ బాబు కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఇప్పటికే తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్శిటీలో జరుగుతున్న పరిణామాలపై అసంతృప్తిగా ఉన్న ఆయన తనయుడు మంచు మనోజ్.. హైదరాబాద్ లోని ఇంటికి వెళ్లిన సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత తాజాగా సంక్రాంతి సందర్భంగా మోహన్ బాబు తల్లి తండ్రుల సమాధుల్ని దర్శించుకునే పేరుతో మనోజ్ మరో రచ్చకు తెరదీశారు. దానికి సంబంధించి ఇరువర్గాలపై హైదరాబాద్, చంద్రగిరిల్లో కేసులు నమోదు అయ్యాయి. మొత్తానికి మంచు ఫ్యామిలీ విభేదాలు డెయిలీ సీరియల్‌లా కొనసాగుతూనే ఉన్నాయఆ విభేదాలను పక్కన పెడితే సంక్రాంతి వేళ తన ఎంబీ యూనివర్సిటీ వద్ద మోహన్ బాబు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు పోస్టర్లు జిల్లాలో హాట్ టాపిక్ గా మారాయి. వర్సిటీ ఆవరణలో చంద్రబాబుతో కలిసి ఉన్న డిజిటల్ బోర్డులను ,ఫ్లెక్సీలను మోహన్ బాబు ప్రత్యేకంగా ఏర్పాటు చేయించడం, దానికి తోడు కుమారుడు విష్ణు సైతం నారా లోకేష్ తో ఉన్న ఫోటోలతో ఫ్లెక్సీలు వేయించడం పొలిటికల్‌గా హీట్ రేపుతోంది. అసలు కొన్నాళ్ళుగా మోహన్ బాబు.. పొలిటికల్‌గా ఏ రూట్ వెళ్ళాలో తెలియక మౌనంగా ఉన్నారనే చర్చ జోరుగా సాగుతున్న సమయంలో ఈ ఫ్లెక్సీలతో ఆయన అందరి అటెన్షన్ తనవైపు తిప్పుకున్నారుఒకప్పుడు టీడీపీలో యాక్టివ్ గా ఉన్న మంచు భక్తవత్సలం నాయుడు 1995 నుంచి 2001 వరకు రాజ్యసభ సభ్యుడిగా కూడా పని చేశారు. 2019 ఎన్నికల సమయానికి వైసీపీకి జై కొట్టారు. చంద్రబాబు నాయుడుపై తీవ్ర విమర్శలు చేశారు. దానికి తోడు మోహన్‌బాబు, మంచు విష్ణులు తన విద్యా సంస్థలలో ఉన్న విద్యార్థుల ఓట్లను నమోదు చేయించి మరీ వైసిపి ఓట్లు వేయించారు. చంద్రగిరి టీడీపీ అభ్యర్థి నామినేషన్ రోజు రహదారిని దిగ్బంధం చేసి మరీ నామినేషన్ కార్యక్రమం పెయిల్యూర్ చేయించడానికి ప్రయత్నము చేసాడనే విమర్శలున్నాయి. చంద్రబాబును ఓడించడమే లక్ష్యంగా వైసీపీకి సపోర్ట్ చేశారు.స్వయంగా జగన్ సొంత బాబాయ్ కుతురు విరానికారెడ్డిని ప్రేమ వివాహం చేసుకున్న మంచు విష్ణు, తండ్రితో కలిసి వైసీపీ కోసం బానే కష్టపడ్డారు కానీ 2019 ఎన్నికల తరువాత.. ఎక్కడ లెక్కలు తేడా వచ్చాయో కాని వైసీపీతో టచ్ మీ నాట్ అన్నట్లుగానే వ్యవహరిస్తూ వస్తున్నారు. అప్పట్లో సినిమా ఇండస్ట్రీ సమస్యల విషయంలోనూ ప్రభుత్వంతో ఆయన చర్చలు జరిపింది లేదు. అయితే మా అసోసియేషన్ ఎన్నికల్లో వైసీపీ మద్దతుతోనే మంచు విష్ణు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారన్నది ప్రత్యర్థి వర్గం ఆరోపణ..వైసీపీ అధికారంలోకి రాగానే.. మోహన్ బాబుకు టీటీడీ ఛైర్మన్ లేదా రాజ్యసభ ఇస్తారనే ప్రచారం సాగింది. ఆ తరువాత ఫిలిం డెవలప్ మెంట్ బోర్డు ఛైర్మన్ పదవి ఇస్తారనే వాదన వినిపించింది. అయితే ఎటువంటి పదవులూ దక్క లేదు. టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు తన విద్యాసంస్థకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలు చెల్లించలేదని మోహన్‌బాబు ధర్నాలు చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఫీజు రియంబెర్స్ మెంట్ పాత బకాయిలు పూర్తి స్థాయిలో విడుదల కాకపోయినా నోరు మెదపలేకపోయారు. అలా ఏ విధంగానూ అల్లుడు వరుసయ్యే జగన్ న్యాయం చేయకపోవడంతో గత ఎన్నికలలో ముందు నుండే వైసీపీ పార్టీ కార్యకలాపాలకు దూరమయ్యారు. సరిగ్గా చెప్పాలంటే వైసీపీతో ఆయన తెగతెంపులు చేసుకున్నారనే టాక్ నడుస్తూ వచ్చిందిప్రస్తుతం మోహన్ బాబు తన కుమారుడు మంచు విష్ణు హీరోగా తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ మూవీ కన్నప్ప నిర్మాణ పనులు చూసుకుంటున్నారు. మరోవైపు కుటుంబ విభేదాలు తారాస్థాయికి చేరి.. రెండు రాష్ట్రాలలో నమోదవుతున్న కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎన్నికల ముందు తన పేరు ఎవరు వాడుకోవద్దు అంటూ మోహన్ బాబు లేఖ విడుదల చేశారు. ఏదో తాను పిలుపు ఇస్తే బోల్డు ఓట్లు పడిపోతాయన్నట్లు ఆయన అలా లెటర్ రాయడం పలు విమర్శలకు దారి తీసింది.అయితే ఎన్నికల తర్వాత ఇప్పుడు ఉన్నట్టుండి సంక్రాంతి సందర్భంగా చంద్రబాబు, లోకేష్‌లతో కలిసి దిగిన ఫోటోలతో ఫ్లెక్సీలను, డిజిటల్ బోర్డులను తండ్రి కొడుకులు ఏర్పాటు చేయడం పొలిటికల్ సర్కిల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇక మరో కుమారుడు మంచు మనోజ్ అయితే నేరుగా నారావారిపల్లి కెళ్ళి చంద్రబాబు ఇంట్లో నారా లోకేష్‌ని కుటుంబ సమేతంగా కలిసి వచ్చారు. అయితే 2014 నుంచే మంచు మనోజ్ టీడీపీ నేతలతోను, నారా లోకేష్, జనసేన పార్టీతోను మంచి సంబంధాలనే కలిగి ఉన్నారు.గత ఎన్నికల సమయంలోనూ మోహన్ బాబు విష్ణు ఏ పార్టీకి మద్దతు ఇవ్వకుండా మౌనంగానే ఉండిపోయారు. ఆళ్లగడ్డ టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ చెల్లెలు మౌనికారెడ్డిని వివాహమాడిన మంచు మనోజ్ మాత్రం కూటమికి బహిరంగంగానే మద్దతు పలికారు. మంచు ఫ్యామిలీలో ఎవరి లెక్కలు ఎలా ఉన్నా.. ఇప్పటికే రకరకాల సమస్యలతో సతమతమవుతున్న మోహన్ బాబు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సరికొత్తగా రిలీజ్ చేసిన పొలిటికల్ పోస్టర్లు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయిఇటు కాలేజీ కార్యకలాపాలతో పాటు కన్నప్ప లాంటి భారీ బడ్జెట్ సినిమా రిలీజ్ కి సిద్ధమవుతున్న సమయంలో ప్రభుత్వం నుండి ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకూడదనే ఉద్దేశంతోనే తన పాత మిత్రుడు సీఎం చంద్రబాబు నాయుడ్ని అలింగనం చేసుకోవడానికి మోహన్‌బాబు పోస్టర్లు రిలీజ్ చేశారన్న టాక్ జోరుగా సాగుతోంది ? దాంతో వైసీపీతో ఇక తనకు సంబంధం లేదని ఆయన డైరెక్ట్‌గానే మెసేజ్ ఇచ్చారని అంటున్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లా పొలిటీషియన్లు ? నేరుగా టీడీపీలోకి చేరలేకపోయినా, ఫోటోలు, ఫ్లెక్సీల ద్వారా తాను టిడిపికి దగ్గరయ్యాను అనే సందేశాన్ని ఇవ్వడమే ఆయన ఉద్దేశమని చెప్తున్నారు మోహన్‌బాబు సన్నిహితులు.అయితే ఈ పోస్టర్లపై టీడీపీ నేతలు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.. ఆయన పరిస్థితి బాగాలేదు కాబట్టే మళ్లీ చంద్రబాబుతో ఉన్న ఫోటోలను పెట్టుకున్నారని.. అయితే గతంలో ఆయన గతంలో చంద్రబాబు విషయంలో ఎలా వ్యవహరించారో,

## జగిత్యాల పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాల లో ఘనంగా వీడ్కోలు పార్టీ



జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : జగిత్యాల పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాల జగిత్యాల లో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సెకండ్ ఇయర్ విద్యార్థినులకు వీడ్కోలు పార్టీ శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా డ్యాన్సులు చేస్తూ అలరించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీపాద నరేష్,ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతో పాటు అన్నిరంగాల్లో ముందుండాలని చెప్పారు.వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

తగ్గించే కొత్త కృత్రిమ అణువును అమెరికన్ పరిశోధకులు అభివృద్ధి చేశారు. యూనివర్సిటీ ఆఫ్ ఇలినాయిస్‌కు చెందిన పరిశోధకులు తయారు చేసిన ఈఆర్ఎస్ఓ-టీఎఫ్‌పీవై అనే కృత్రిమ అణువుకు సంబంధించిన వివరాలు అమెరికన్ కెమికల్ సొసైటీ ప్రచురించే ఏసీఎస్ సెంట్రల్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈస్ట్రోజెన్ రెసెప్టార్ పాజిటివ్(ఈఆర్ పాజిటీవ్) బ్రెస్ట్ క్యాన్సర్ బాధితుల చికిత్సకు ఈ కృత్రిమ అణువును వదిలేస్తున్నారు. ఈ నేపథ్యంలో క్యాన్సర్ కణాలను అంతం చేసేందుకు 2021లో పాల్ హెర్జెన్‌రోథర్ బృందం ఈఆర్ఎస్ఓ అనే కృత్రిమ అణువును తయారు చేసింది. అయితే,దీనితోనూ సైడ్ ఎఫెక్ట్స్ ఎక్కువ ఉండటంతో పలు మార్పులు చేసి ఈఆర్ఎస్ఓ-టీఎఫ్‌పీవైను తయారుచేశారు. ఎలుకలకు ఒకే డోస్ ఇవ్వగా చిన్న కణతులు అంతమయ్యాయి. పెద్ద కణతులు కూడా క్షీణించాయి. మనుషులపై దీని ప్రభావాన్ని తెలుసుకునేందుకు మరిన్ని పరిశోధనలు చేయాల్సి ఉందని పరిశోధకులు తెలిపారు.

బూస్టర్‌గానూ పనిచేస్తుంది. దీనిని రోజూ తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటిపండు పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ బీ6, ఫాస్పరస్ వంటి విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటుంది. జీర్ణశక్తిని బలోపేతం చేయడంతోపాటు ఎముకల బలానికీ, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలోనూ ముందు ఉంటుంది. బరువుతోపాటు రక్తంలో చక్కెరనూ నియంత్రణలో ఉంచుతుంది. అయితే.. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న అరటిపండు.. కొందరికి అనారోగ్యాలను తెచ్చిపెడుతుంది.అలర్జీలు, శ్వాసకోశ సమస్యలు, ఆస్తమా కష్టమైపోతుంది.అరటిపండులో ఉండే పొటాషియం.. బీపీ బాధితులకు చేటు చేస్తుంది. అధిక రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారు ఈ పండును తినకుంటేనే మంచిది. అధిక బరువుతో బాధపడేవారు, బరువు తగ్గుదామని అనుకునేవారు కూడా అరటిపండును ఎక్కువగా తినకూడదు. అరటిపండులో ఫ్రక్టోజ్ ఎక్కువ. దీంతో.. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. అవి కొవ్వుగా మారి.. మరింత బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది.

# చలికాలం.. గుండె గజగజా!



చలి వాతావరణం మనిషినే కాదు.. గుండెను కూడా గజగజా వణికిస్తుంది. ఎందుకంటే..ఈ సమయంలో గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. చలికాలంలో గుండెపోటు కేసులు 30 శాతం పెరుగుతాయని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ అధ్యయనం తేల్చింది. ఇక మనదేశంలోనూ.. శీతకాలంలో గుండెపోటు కేసులు 25 శాతం ఎక్కువగా సంభవిస్తాయని ఢిల్లీలోని ఎయిమ్స్ పరిశోధన వెల్లడించింది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. ఏటా ప్రపంచవ్యాప్తంగా 17.9 మిలియన్ల మంది గుండె సంబంధ సమస్యలతో మరణిస్తున్నారు. అందులోనూ, ఇతర కాలాలతో పోలిస్తే, చలికాలంలోనే ఎక్కువ హృదయ సంబంధ సమస్యలు తలెత్తుతున్నాయట. గతేడాది వారు నిర్వహించిన అధ్యయనం సందర్భంగా ఈ విషయాలను వెల్లడించారు. చలికాలంలో గుండెపోటు మరణాలకు గల కారణాలను వివరిస్తున్నారు.

చలి వాతావరణంలో శరీరం వెచ్చగా ఉండేందుకు ప్రయత్నిస్తుంది. దీనివల్ల రక్తనాళాలు సంకోచించి.. గుండకు రక్తసరఫరా తగ్గిపోతుంది. ఫలితంగా, గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. అలా.. గుండెపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.ఈకాలంలో రక్తపోటు పెరగడం కూడా.. గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. ఉష్ణోగ్రతలు పడిపోవడం వల్ల ధమనులు కుంచించుకుపోయి.. ఇరుకుగా తయారవుతాయి. దాంతో, రక్తపోటు పెరిగి గుండెపై ఒత్తిడి పడుతుంది.ఇతర కాలాలతో పోలిస్తే.. చలికాలంలో మాంసాహారం ఎక్కువగా తినడం కూడా గుండెకు చేటు చేస్తుంది. శరీరంలో పెరిగే కొలెస్ట్రాల్ రక్తనాళాల్లో పేరుకుపోయి గుండెపోటు వచ్చేలా చేస్తుంది.డయాబెటిస్, అధిక రక్తపోటు, ఊబకాయం వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారిలో ప్రమాదం మరింత ఎక్కువ.

# వెనక్కి నడుద్దాం



నడక.. ఆరోగ్యానికి దివ్యౌషధం! అత్యంత ప్రభావశీలమైన వ్యాయామం! అయితే, మామూలుగా నడిచేకన్నా.. వెనక్కి నడవడం వల్ల మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని అంటున్నారు నిపుణులు. సాధారణంగా వాకింగ్ చేసేటప్పుడు.. శక్తి అనేది చీలమండ నుంచి పుడుతుంది. అదే.. వెనక్కి నడిచే సమయంలో తుంటి, మోకాళ్ల నుంచి శక్తి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ మార్పు శరీరంలో అనేక ప్రయోజనాలను అందిస్తుందని అంటున్నారు. వెనక్కి నడవడం వల్ల నడకలో సమతుల్యత, వేగం మెరుగుపడుతుంది. రివర్స్ వాకింగ్.. కార్డియోరెస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను మెరుగుపరుస్తుందట. అంటే, వ్యాయామం చేసేటప్పుడు గుండె, ఊపిరితిత్తులు ఆక్సిజన్‌ను మరింత ఎక్కువగా గ్రహించడానికి తోడ్పాటు అందిస్తుంది. రివర్స్‌లో నడవడం వల్ల మోకీలు, మోకాళ్లపై ఒత్తిడి తగ్గుతుంది. ఇక రోజూ వ్యాయామం చేసేటప్పుడు 10 %-% 15 నిమిషాలు వెనక్కి నడిస్తే.. ఎముకలు దృఢంగా తయారవుతాయట. బోలు ఎముకల వ్యాధి బారినుంచి తప్పించుకోవచ్చట. మామూలు వాకింగ్‌తో పోలిస్తే.. వెనక్కి నడవడం వల్ల కొలెస్ట్రాల్ ఎక్కువ మొత్తంలో కరుగుతుందట. రివర్స్ వాకింగ్.. మెదడు పనితీరుపై సానుకూల ప్రభావం చూపుతుంది. అందుకే, పిల్లలకూ ఇలా వెనక్కి నడవడం నేర్పించాలనీ, దానివల్ల వారి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు. వారి ఆలోచన విధానంలో మార్పులు వస్తాయని చెబుతున్నారు. అయితే, మొదట్లో వెనక్కి నడవడం కష్టంగానే ఉంటుంది. రోజూ 10 - 15 అడుగులు వెనక్కి నడుస్తూ.. ఆ తర్వాత పెంచుకుంటూపోతే అలవాటు అవుతుంది.

## బాలికల సాధికారత కోసం విద్య అత్యంత శక్తివంతమైన సాధనం

# లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరికాలనీ



కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని కస్తూర్బా పాఠశాలలో జరిగిన జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లయన్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ తరుపున క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్ పాల్గొని ఇటీవల లయన్స్ క్లబ్ అధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో విజేతగా నిలిచిన తొమ్మిదో తరగతి చదువుతున్న కొలిపాక అక్షయకు బహుమతి అందజేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ మన సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించుకుంటూ బాలురు, బాలికల మధ్య అసమానతలను దూరంచేసేలా ప్రజల్లో బాలికల హక్కులు ,విద్య పై అవగాహన చాలా అవసరమని ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలు ఎదుర్కొంటున్న ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవడానికి చాలా ధైర్యంతో ముందుకు సాగుతూఉండాలి అలాగే అమ్మాయిలకు సాధికారత కల్పించడం అంటే అది ఒక కుటుంబానికి, సమాజానికి మరియు దేశానికి శక్తినిస్తుందనీ తెలిపారు. మహిళల సాధికార దిశగా లయన్స్ క్లబ్ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో యస్ ఒ మంజుల మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలి





జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : జిల్లాలోని రేగొండ మండలం పరిధిలోని పొనగండ్ల మరియు లింగాల గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ గ్రామసభల్లో రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి ప్రభుత్వ పథకాలకు దరకాస్తులు చేసుకోవాలని ప్రజలకు వివరాలు అందించారు. గ్రామ సభల సందర్భంగా రైతుల సమస్యలు, పథకాల అమలు తీరును ప్రత్యక్షంగా పరిశీలించి, సంబంధిత అధికారులను తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు భరోసా: సాగు భూములకు ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వనున్నందున గ్రామ సభల్లో దరఖాస్తు లు ఇవ్వడం, అర్హుల జాభితాపై అందించడంపై చర్చించారు. ఎవరైనా మిస్ అయినట్లుయితే దరఖాస్తు ఇవ్వాలని సూచించారు.రేషన్ కార్డులు: కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియని, దరఖాస్తు లు ఇవ్వాలని, పేర్లు లేకుంటే ఆందోళన వడొద్దని సూచించారు.ఇందిరమ్మ ఇండ్లు: ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి అర్హుల నుండి దరఖాస్తు తీసుకోవాలని ఆదేశించారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా: 2023-24 సంవత్సరంలో 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన వ్యవసాయ భూములు లేని వారు అర్హులని, గ్రామసభల్లో పేర్లు లేకుంటే దరఖాస్తు లు ఇవ్వాలని సూచించారు. గ్రామసభల్లో ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి అభిప్రాయాలు, సమస్యలు మరియు సూచనలను గ్రహించిన అదనపు కలెక్టర్ పదకాలు అమలు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ గ్రామసభల్లో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారి, వ్యవసాయ అధికారి, గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# బడిపిల్లలు భద్రం



నగరాలు, పట్టణాలు శరవేగంగా విస్తరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెద్దపెద్ద స్కూల్స్ అన్నీ శివార్లకు తరలుతున్నాయి. ఆయా పాఠశాలలకు వెళ్లే పిల్లలు.. ఇంటినుంచి నిత్యం 10 - 15 కిలోమీటర్ల దూరమైనా ప్రయాణించాల్సి వస్తున్నది. దాంతో, వారి భద్రత గురించి తల్లిదండ్రులు ఆందోళన చెందుతుంటారు. ఉదయం వెళ్లింది మొదలు.. సాయంత్రం వచ్చేవరకూ వారి గురించే ఆలోచిస్తుంటారు. సమయానికి పిల్లలు ఇంటికి చేరకపోతే కంగారు పడిపోతుంటారు.అలాంటివారి ఆందోళనను దూరం చేసేలా.. Acumen Track GF-06’ పేరుతో జీపీఎస్ ట్రాకర్ తీసుకొచ్చింది అక్యుమెన్ సంస్థ. దీన్ని పిల్లల బ్యాగులో ఉంచితే చాలు. నిత్యం వారిని ట్రాక్ చేస్తూ ఉండొచ్చు. అందుకోసం తల్లిదండ్రుల స్మార్ట్‌ఫోన్‌లో ప్రత్యేక యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటే చాలు. జీపీఎస్ లొకేటర్ ద్వారా.. పిల్లలు ఎక్కడున్నారో ఇట్టే గుర్తించొచ్చు. ట్రెండీగా మెడలో ధరించే లాకెట్‌లా ఉంటుందీ ట్రాకర్. పిల్లలు కూడా తాము భద్రంగా లేమని అనుకున్నప్పుడు.. ఈ ట్రాకర్‌తో తల్లిదండ్రులను అలర్ట్ చేయొచ్చు. పిల్లలు దారితప్పినా, ఎవరైనా కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించినా ఈ లాకెట్‌లోని బటన్‌ను క్లిక్ చేస్తే చాలు.. తల్లిదండ్రుల ఫోన్‌కు అలర్ట్ మెసేజ్ వెళ్తుంది. అలా.. బడిపిల్లల భద్రతకు భరోసా ఇస్తుందీ లాకెట్ ట్రాకర్!

## నర్సమ్మ చిత్రపటానికి పూల మాల వేసిన బి.జె.పీ నాయకులు



నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మాతృమూర్తి రేసు నర్సమ్మ ఇటీవల మరణించడంతో శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకులు వడ్డేపల్లి నరసింహా రాములు, గుడిపూడి రాధాకృష్ణ, కట్ల రామచందర్ రెడ్డి, కొంపెల్లి రాజేందర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడీ మహేందర్ రెడ్డి, పొదిళ్ల రామచందర్, కౌన్సిలర్ జుర్రు రాజు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, ఠాకూర్ రవీందర్ సింగ్,ఠాకూర్ నాగరాజు సింగ్, శీలం సత్యనారాయణ, పట్టణ బిజెపి నాయకులు ఠాకూర్ శివాంజన్ సింగ్, ఠాకూర్ విజయ్ సింగ్, వాల్లాజీ నరేందర్, తౌటం నిశాంత్, వరంగంటి రాజ్ కుమార్, గంధం రాజు యువ మోర్చా జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, అచ్చ దయాకర్, బానోత్ రాజేందర్, కొంకిసా విగ్నేష్ గౌడ్, చిలువేరు అన్వేష్, మహిళా నాయకురాలు సూత్రపు సరిత, మార్త సంధ్యారాణి, బూత్ అధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, వేల్పుల విక్రమ్, పులిపాక అశోక్, గుగులోతు నరేష్, సురేష్,జన్ను క్రాంతి, బషీకే శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర కమిటీ నేతలను సత్కరించిన రాష్ట్ర మంత్రి తుమ్మల



ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : ఇటీవల కాలంలో జరిగిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర కమిటీ ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నికైన నగర అధ్యక్షులు యలమందల జగదీష్ , ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తుమ్మల క్యాంపు కార్యాలయంలో శాలువా తో సత్కరించారు. ఫిబ్రవరి మొదటి వారంలో జరిగే నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఆహ్వానించారు.ఈ సందర్భంగా నగర అధ్యక్షులు జగదీష్, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నాయి బ్రాహ్మణులందరు కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకరానికి ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు తో పాటు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసి ఆహ్వానించ నున్నట్లు తెలిపారు. తుమ్మలను కలిసిన వారిలో ఖమ్మం నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : లింగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డబోయిన రాజు రమ దంపతుల కూతురు అమలను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,పీసీసీ మెంబర్ పెండెం రామానంద్,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి,నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్,వరంగల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ,చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,మాజీ ఎంపీటీసీ అజ్మీరా నంద్యా నాయక్,తప్పేట నూరయ్య, స్వామి,వెనుకతల ఇంద్రయ్య,గొట్టే శివ,తలబోయిన రాజు,తాళ్లపెల్లి స్వామి,గొట్టె ఐలయ్య,కడిదెల రాజుకుమార్,తప్పేట అఖిల్,వైదం రాము,లింగాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



యదార్థవాది తెలుగు దినపత్రిక



# నేను మనీని బ్లాక్‌లో తీసుకోను



2025 సంక్రాంతి కానుకగా వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా మొదటి వారం రోజుల్లో రూ.230 కోట్ల వసూళ్లు రాబట్టింది. కేవలం తెలుగులో విడుదల అయ్యి ఈ స్థాయి వసూళ్లు సాధించడం రికార్డ్‌గా చెప్పుకోవచ్చు. తెలుగులో మాత్రమే విడుదల అయ్యి పాన్ ఇండియా సినిమాల రేంజ్‌లో వసూళ్లు సాధిస్తున్న ఈ సినిమాకి సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేశారు. దిల్ రాజు ఐటీ రైట్స్ జరుగుతున్న కారణంగా ఈ మీడియా సమావేశంకు హాజరు కాలేదు. హీరోయిన్స్ ఇద్దరూ మొన్నటి వరకు హైదరాబాద్‌లో ఉండి వెళ్లి పోయారు. దాంతో ఈ సక్సెస్ మీట్‌లో హీరో వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, సంగీత దర్శకుడు భీమ్స్ పాలు పాల్గొన్నారు. సినిమా సక్సెస్ నేపథ్యంలో మీడియాతో తమ అనుభవాలను, సంతోషాన్ని పంచుకున్నారు. అ సమయంలో రిపోర్టర్స్ పలు ప్రశ్నలను వీరిని అడిగారు. వెంకటేష్ గారితో ఒక రిపోర్టర్... ఐటీ రైడ్స్ గురించి నిర్మాతలతో మాట్లాడిన సమయంలో హీరోలు కనుక తమ పారితోషికంను మొత్తం వైట్ తీసుకుంటే ఏ నిర్మాత బ్లాక్ మనీ ఇవ్వాల్సిన అవసరం లేదు అంటున్నారు.. దీనిపై మీ అభిప్రాయం ఏంటని ప్రశ్నించారు. అందుకు వెంకటేష్ స్పందిస్తూ.. ఇతర హీరోల విషయం తనకు తెలియదు కానీ, తాను మాత్రం ఫుల్ వైట్. తీసుకునేది కొంచమే, ఎక్కువ తీసుకోను.. అదీ ఆఫీస్ వాళ్లు తీసుకుంటారు అన్నారు. తాను పారితోషికం ఎక్కువ తీసుకోనని, తీసుకునే కొంత మొత్తాన్ని పూర్తిగా వైట్ మనీగా తీసుకుంటానని వెంకటేష్ క్లీయర్‌గా చెప్పుకొచ్చారు. ఈమధ్య కాలంలో యంగ్ స్టార్ హీరోలు వందల కోట్ల పారితోషికాలు అందుకుంటున్న కారణంగా వారు కొంత మొత్తాన్ని బ్లాక్ మనీగా తీసుకుంటారనే టాక్ ఉంది.

# మరో వెబ్‌సిరిస్‌లో సమంత



తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో ఒకరు సమంత. సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. సమంత క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం యూఎస్ టూర్‌లో ఉన్న విషయం తెలిసిందే. యూఎస్‌లో తన వర్కవుట్ సెషన్‌తోపాటు ఇతర కార్యకలాపాల గురించి అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేసుకుంది. అయితే సామ్ తన లాంగ్ ట్రిప్ వెకేషన్ ముగించుకొని ఇండియాకు తిరిగొచ్చేసింది. బుధవారం చెన్నై, ముంబైలో జరిగిన ఈవెంట్స్‌లో పాల్గొన్నది. చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీలో వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ కోసం చెన్నై సూపర్ చాంప్స్ జెర్సీని లాంచ్ చేసింది. ఈవెంట్ ముగిసిన తర్వాత ముంబైకి పయనమైంది. మళ్లీ చాలా కాలం తర్వాత తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది. ఇప్పుడీ అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు సామ్ అభిమానులు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు.

# రవన్న మాస్ దావత్ షురూ..




టాలీవుడ్ యాక్టర్ రవితేజ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం రవితేజ 75 మాస్ జాతర టైటిల్‌తో రాబోతుంది. డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. తాజాగా మాస్ జాతర స్టన్నింగ్ లుక్ ఒకటి షేర్ చేశారు. రవన్న మాస్ దావత్ షురూ రా భయ్. జనవరి 26న రవితేజ పుట్టినరోజు సందర్భంగా మాస్ జాతర మాస్ ర్యాంపేజ్ గ్లింప్స్ రాబోతుందంటూ కొత్త లుక్ షేర్ చేశారు. రవితేజ భోజనం చేసేందుకు కూర్చుని కోర మీసం మెలేస్తూ కనిపిస్తున్నాడు. అభిమానులు, ఫాలోవర్లకు కావాల్సిన పసందైన విందు భోజనంలా మాస్ జాతర ఉండబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఈ సినిమాతో సామజవరగమన ఫేం రైటర్ భాను బొగవరపు డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. పేరు లక్ష్మణ భేరి.. ఆదాయం చెప్పను తియ్.. ఖర్చు లెక్క జెయ్యన్.. రాజ్యపూజ్యం అన్ లిమిటెడ్..అవమానం జీరో అంటూ ఇప్పటికే ఓ అప్‌డేట్ ఇచ్చి సినిమాపై అంచనాలు పెంచేస్తున్నారు. మాస్ మహారాజా బెంచ్ మార్క్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రంలో మాస్ మహారాజా పాత్ర ఎలా ఉండబోతుందో తాజా స్టిల్‌తో హింట్ ఇచ్చేశారు మేకర్స్. ఈ మూవీని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి బలగం ఫేమ్ భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. హ్యాపీ ఉగాది రా భయ్.. రవన్న దావత్ ఇస్తుండు రెడీ అయిపోండ్రి అంటూ పోస్టర్ పెట్టిన క్యాప్షన్స్ పక్కా తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో సాగనున్నట్టు క్లారిటీ ఇచ్చేస్తుంది.

# హీరోయిన్ 'కలర్స్' స్వాతి విడాకులు..?



చిత్రసీమలో ప్రేమ వివాహాలు , విడాకులు కామన్. చిత్ర షూటింగ్ సమయంలో దగ్గరవడం , ఆ తర్వాత ప్రేమలో పడడం, బంధువులు , సినీ ప్రముఖుల సమక్షంలో ఒకటివ్వడం , అ తర్వాత కొంతకాలానికే విడాకులు తీసుకోవడం సర్వసాధారణం. ఇప్పటికే ఎంతో మంది అలా ప్రేమ వివాహం చేసుకొని , విడాకులు తీసుకోని మరో పెళ్లి చేసుకున్న వారు ఉన్నారు. తాజాగా హీరోయిన్ 'కలర్స్' స్వాతి విడాకులు తీసుకునేందుకు సిద్ధమయినట్లు ప్రచారం జరుగుతుంది. దీనికి ఉదాహరణ సోషల్ మీడియాలో భాగస్వామి ఫొటోలను డిలీట్ చేయడమే. సెలబ్రిటీల విడాకులకు హింట్ గా నెటిజన్లు భావిస్తున్నారు. తాజాగా హీరోయిన్ 'కలర్స్' స్వాతి అ విధంగానే వార్తల్లో నిలిచారు. మొదటి సినిమాతోనే మంచి హిట్ ను అందుకున్న ఈ చిన్నది.. అ తరువాత వరుస సినిమాలలో నటించి మెప్పించింది. గోల్కొండ హై స్కూల్, స్వామి రారా, కార్తికేయ, త్రిపుర లాంటి హిట్ సినిమాల్లో నటించిన స్వాతి .. కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే వికాస్ వాసు అనే పైలెట్ ను పెళ్లి చేసుకొని చిత్రసీమకు దూరమైంది. ఈ మధ్యనే పంచతంత్రం అనే సినిమాతో రీఎంట్రీ ఇచ్చింది. ఇక దీని తరువాత సాయి ధరమ్ తేజ్ తో కలిసి సత్య అనే సాంగ్ చేసింది. ఈ సాంగ్ మంచి విజయాన్ని అందుకుంది. ఇదిలా ఉంటె గత కొన్నేళ్లుగా స్వాతి భర్తకు విడాకులు ఇచ్చిందన్న వార్తలు ప్రచారం అవుతూనే ఉంది. అ వార్తలకు అజ్యం పోస్తూ ఇన్స్టాగ్రామ్ లో తన భర్తకు సంబంధించిన ఫోటోలను డిలీట్ చేసింది. అంతే కాదు సోషల్ మీడియా లో అతడిని అన్ ఫాలో చేయడం తో స్వాతి విడాకులు తీసుకోబోతున్నట్లు అంత ఫిక్స్ అవుతున్నారు. ఇప్పటి వరకు స్వాతి లేదా అమె భర్త విడాకులపై ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. మరి ఇప్పుడేమైనా స్పందిస్తారా అనేది చూడాలి.




# ఇంకా హార్డ్‌వర్క్ చేయి.. డైరెక్టర్ రవిపూడికి చిరంజీవి సలహా



సినిమాకు బ్లాక్ బస్టర్ సక్సెస్ దక్కడంతో దర్శకుడు అనిల్ రావిపూడి పోస్ట్ రిలీజ్ ప్రమోషన్స్‌తోనూ దూసుకు పోతున్నారు. సినిమా విడుదల తర్వాత వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో అనిల్ రావిపూడి మాట్లాడుతూ సినిమా కోసం తాను అనుకున్న నటీనటులను, సాంకేతిక నిపుణులను తీసుకున్నాను. ఎక్కడా రాజీ పడాల్సిన అవసరం రాలేదని అన్నారు. నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ గారు తనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని, బడ్జెట్ విషయంలో తాను అనుకున్న దానికి వారు ఓకే చెప్పారని అన్నారు. నిర్మాతలు తనపై చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ వారు ఎన్నో గొప్ప విజయాలను అందుకున్నారు, నాపై వారు చూపించే అభిమానంతో అలా మాట్లాడారని చెప్పుకొచ్చారు. అనిల్ రావిపూడి తదుపరి సినిమాను మెగాస్టార్ చిరంజీవితో చేయబోతున్న విషయం తెల్సిందే. కనుక సంక్రాంతికి వస్తున్నాం సినిమాపై మెగాస్టార్ రియాక్షన్ ఏమై ఉంటుంది అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి అ విషయమై స్పందిస్తూ... చిరంజీవి గారు ఊర్లో లేరు. ఆయన సినిమా రిజల్ట్ గురించి తెలిసి నాకు మెసేజ్ చేశారు. చాలా సంతోషంగా ఉంది, మన సినిమాకు ఇంకా ఎక్కువ హార్డ్ వర్క్ చేయి అని చెప్పారు. సినిమా చూసి ఉంటే తప్పకుండా ఫోన్ చేసి మరిన్ని విషయాలను ఆయన చెప్పేవారు. ఈ సినిమా ఫలితంతో ఆయన చాలా సంతోషంగా ఉన్నారని అనిల్ రావిపూడి పేర్కొన్నారు.

# ఇంతకుమించి ఏం కావాలి?



'ఛావా' చిత్రంలో మహారాణి యేసుబాయి పాత్రను పోషించడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని, ఇలాంటి పాత్ర చేసిన తర్వాత ఇక తాను సినిమాల నుంచి రిటైర్ అయినా సంతోషమేనని వ్యాఖ్యానించింది అగ్ర కథానాయిక రష్మిక మందన్న. మరాఠీ యోధుడు ఛత్రపతి శంభాజీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన 'ఛావా' చిత్రంలో అమె మహారాణి యేసుబాయి పాత్రను పోషించిన విషయం తెలిసిందే. విక్కీ కౌశల్ ఛత్రపతి శంభాజీగా కనిపించనున్నారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. గురువారం ముంబయిలో ట్రైలర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రష్మిక మందన్న మాట్లాడుతూ 'నా కెరీర్ అత్యంత విశిష్టమైన పాత్ర ఇది. ఇలాంటి పాత్ర దక్కడం గౌరవంగా భావిస్తున్నా. ఓ నటిగా నాకు ఇంతకుమించి ఏం కావాలి?. ఈ సినిమా షూటింగ్ సమయంలో చాలాసార్లు భావోద్వేగానికి గురయ్యా. ఒక్కోసారి కన్నీళ్లొచ్చేవి. ఈ సినిమాలోని పాత్రలు ప్రతీ ఒక్కరికి స్ఫూర్తినిస్తాయి' అని రష్మిక మందన్న చెప్పింది. జిమ్ వర్కవుట్స్ సందర్భంగా ఇటీవల రష్మిక మందన్న కాలికి గాయమైన విషయం తెలిసిందే. 'ఛావా' ట్రైలర్ రిలీజ్ వేడుకకు అమె గాయంతోనే హాజరయ్యారు. వేదికపై రష్మిక నడవడానికి విక్కీ కౌశల్ సాయం చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. 'ఛావా' చిత్రం దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో రిలీజ్ కానుంది.

# అభయ హస్తం పథకాలు అర్హులైన లబ్ధిదారులకే అందుతాయి

**పెగడపల్లి మండల ప్రత్యేక అధికారి మనోహర్, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి**

పెగడపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 24 : అభయ హస్తం పథకాలు అర్హులైన లబ్ధిదారులకే అందుతాయని పెగడపల్లి మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి మనోహర్ ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అభయ హస్తం పథకాలలో భాగంగా నాలుగవ రోజు శుక్రవారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని గ్రామాలలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల అధ్యక్షతన ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహించారు. పెగడపల్లి గ్రామంలో ఎ.శ్రీనివాస్ రెడ్డి, వెంగలాయ్ పేట గ్రామంలో యం.మహేందర్, నంచర్ల గ్రామంలో శంషీర్ అలీ, ఎల్లాపూర్ గ్రామంలో బి.రవీందర్, నరసింహుని పేట గ్రామంలో లాస్య ప్రజాపాలన ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించారు. ఈ సభలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న అరు గ్యారెంటీలలో భాగమైనటువంటి ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్తఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ అత్మీయ భరోసా పథకములకు అర్హులైన లబ్ధిదారుల యొక్క వివరములను గ్రామ సభలో గ్రామస్తుల సమక్షంలో ప్రత్యేక అధికారులు చదివి వినిపించారు. జాబితాలో పేరు లేని వారి నుండి కొత్తగా దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వీరి పైన ఏమైనా అభ్యంతరములు ఉన్నట్లయితే తెలియజేయవచ్చునని పేర్కొన్నారు. పెగడపల్లి గ్రామ సభకు ముఖ్య అతిథిగా మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి ఎస్ఎల్ మనోహర్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో అయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి వర్కర్లు, అశ వర్కర్లు గ్రామస్తులు, పాల్గొన్నారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.